
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




మంగళవారం నవంబర్ 18 2025 | సంపుటి :03 | సంచిక :138 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6


Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# సౌదీ రోడ్డు ప్రమాదం..
# ఒకే కుటుంబంలో 18 మంది మృతి



- ఘోర రోడ్డు ప్రమాదం: సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన 45 మంది ప్రాణాలు కోల్పోయారు.
- ఒకే కుటుంబంలో మృతులు: హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నసీరుద్దీన్ కుటుంబంలో 18 మంది మృతి చెందారు. నసీరుద్దీన్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి. వీరు మక్కా యాత్రకు వెళ్లారు.
- మరో ప్రాంతం: హైదరాబాద్‌లోని పాతబస్తీ, బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు కూడా ఇదే ప్రమాదంలో మృతి చెందారు.

2లో..



### సౌదీ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని

2లో..





2లో..

## సౌదీ బస్సు ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది: సీఎం చంద్రబాబు

## సీఎం రేవంత్ తీవ్ర దిగ్భ్రాంతి

- సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు మృతి చెందడంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



2లో..

## చంద్రబాబు, లోకేష్ కృషి ఫలితమే భారీ పెట్టుబడులు

- సీఐఐ సమ్మిట్‌లో 13 లక్షల కోట్లు, 16 లక్షల ఉద్యోగాలు
- వైసీపీకి ఓర్వలేక విష ప్రచారం, రాద్ధాంతం
- పారిశ్రామిక వేత్తలకు భరోసా కల్పించిన కూటమి ప్రభుత్వం



2లో..

### స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు.

2 లో



### ఓటు చోరీపై నిరసనలు తెలుపుతాం: మంత్రి పొన్నం



హైదరాబాద్: భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. పేజి 2లో

# శ్రీవారి ఆర్జిత సేవ..
## ఫిబ్రవరి టికెట్ల కోటా విడుదల 18న

తిరుమల, తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను భక్తుల సౌకర్యార్థం తితిదే ఈనెల 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చు.

ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేషన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించాలి.

కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. పేజి 2లో





## దొంగలు దొరికిపోతారనే సతీష్ కుమార్ హత్య

- వంద కోట్ల విదేశీ కరెన్సీ చోరీ, దర్యాప్తు తీరుపై అనుమానాలు
- ఒత్తిడితో రాజీ, వేగంగా ఛార్జ్‌షీట్ దాఖలును ప్రశ్నించిన మంత్రి పార్థసారథి
- రాజీ చేసుకునే అధికారం ఫిర్యాదికి, వైసీపీ నాయకులకు లేదు
- దోషులను చట్టబద్ధంగా బయటపెడతాం : మంత్రి కొలుసు పార్థసారథి

మంగళగిరి, నవంబర్ 17 (సదా మీకోసం): తిరుమల టీటీడీలోని పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌ను అంతమొందించారని గృహనిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. పేజి 2లో

# ఏపీ రైతులకు గుడ్‌న్యూస్..
# 19న 'అన్నదాత సుఖీభవ' జమ

అమరావతి: ఏపీ రైతులకు గుడ్‌న్యూస్. ఈనెల 19న అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. కడప జిల్లా కమలాపురంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఈ నిధులను విడుదల చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా అదేరోజు పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనుంది. కేంద్రం రూ. 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేలు కలిపి మొత్తం రూ. 7వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. అన్నదాత సుఖీభవ కింద రెండో విడతలో మొత్తం 46లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

పేజి 2లో



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం నవంబర్ 18 2025

# సంపాదకీయం

## రచయిత పాత్రల రహస్య బంధం

కల్పన కల్పనేబీ వాస్తవం వాస్తవమే. పాత్రలు పాత్రలేబీ వ్యక్తులు వ్యక్తులే. తెలియందెవరికి? అయితే పాఠకులు, రచయితలు కల్పిత పాత్రల్ని వాస్తవ వ్యక్తులుగా భావించటం ఒక కళారహస్యం. బాల్య కౌమారాల్లో, 'చందమామ' గహన మాంత్రిక గుహల్లో, అడవుల్లో కథానాయకుడే కాదు, ఈ చదివే పిల్లాడూ తిరుగాడేవాడు. అది రసాత్మక దూరం లేకపోవటం. ఆ దూరం లేనప్పుడు చదువరి కథ లోపలి మనిషే అవుతాడు. అలాగే రచయిత కూడా భావనా ప్రపంచంలో తన పాత్రలతో కలిసి తిరుగుతుంటాడు. అతని ఊహాలోక విహారాన్ని బట్టి ఆ తిరుగుడు ఉంటుంది. దాన్ని పుస్తకం మూసేసినట్టు ఆపేసి, వెలుపలికి వచ్చేవాళ్ల హాయి వేరు.

అపారమైన కావ్య ప్రపంచంలో కవే బ్రహ్మ అని, అతని అభిరుచికి అనుగుణంగా ఆ ప్రపంచం ప్రవర్తిల్లుతుందని ఆనందవర్ధనుడు అనే ఆలంకారికుడు చెప్పాడు. సాహిత్య సృష్టి అనేది రెండో ప్రపంచం. ఆ ప్రపంచంలో అనేక పాత్రలు పుడతాయి, పెరుగుతాయి, మాట్లాడతాయి, ఏడుస్తాయి, నవ్వుతాయి. అవి రచయిత మనస్సులో పుట్టి, పాఠకుల మనస్సులో నివాసం ఏర్పరచుకుంటాయి. ఇక్కడే తెలిపిన విశేషమైన సంగతి చెప్పుకోవాలి. పాత్ర నిర్మాణాన్ని రచయిత, పాఠకుల సహసృష్టిగా అతను భావించాడు. అంటే రచయిత చేసే రూపకల్పనతో పాటు పాఠకుడు ఆ పాత్రల స్వరూప స్వభావాలను తన ఊహలతో, నిర్ధారణలతో కలిపి ఏర్పరుచుకుంటాడన్నమాట. అది రచయిత కల్పనకి కాస్త వేరుగా ఉండవచ్చు. ఒక పాత్ర ప్రవర్తన లేదా మొత్తం వాచకం కూడా రచయితకి పెడగా విభిన్న పాఠకులకి విభిన్నంగా తోచవచ్చు. అంటే పాత్రల భిన్న కోణాలతో పాటు వాటిని గమనించే పాఠకుల దృష్టి కోణం కూడా ఉంటుంది.

కథ లేదా నవల రచనాక్రమంలో రచయిత అంతరంగంలో జరిగే రసచర్య బహుశా అందరికీ తెలియకపోవచ్చు. రచయిత పాత్రను సృష్టించటం అంటే అతని మనస్సులో ఒక కొత్త ప్రాణి జన్మించటమే. అతను తన ఆలోచనలతో, అనుభవాలతో, సమాజ పరిశీలనతో పాత్రల్ని రూపొందించి, జీవరేఖ దిద్దుతాడు. ఈ క్రమంలో రచయిత, పాత్రల మధ్య ఒక ఒక ఆత్మీయ సంబంధం నెలకొంటుంది. అవి అతని మనస్సులో సజీవంగా తిరుగాడుతుంటాయి. ప్రపంచంలో మన ఆత్మీయులు కళ్లముందు లేకున్నా మానసిక ప్రపంచంలో ఉంటారు. అది ద్వితీయ వాస్తవికత. అట్లాగే ఈ క్రమంలో రచయిత తన పాత్రతో 'మాట్లాడుతూ' ఉంటాడు. పాత్ర రచయితతో మాట్లాడుతుంది. రచయితకు, అతని పాత్రలకు మధ్య 'సంభాషణ' సాహిత్య సృష్టిలో ఒక మర్మం. ప్రారంభంలో పాత్రలు రచయిత ఆజ్ఞకు లోబడి నడుస్తాయి. కథనం లోతుకు వెళ్లే కొద్దీ, మారే కొద్దీ అవి రచయిత కాదనలేని విధంగా స్వతంత్ర వర్తన కోరుకుంటాయి. రచయిత అనుకున్న ముగింపును పాత్ర కాదనవచ్చు కూడా! అది రచయితకీ సంతోషమే. సృజన క్రమంలో ఈ అన్యోన్యచర్య మానసిక సంక్లిష్ట విశేషం. పాత్రలు, రచయిత ఎదురుబొదురుగా నిలబడే సృజనాత్మక వాదోపవాద సందర్భాలు తెర వెనుక అత్యంత రసవత్తర ఘట్టాలు.

కథలో గమ్య గమన సుస్థిర జ్ఞానం గల రచయితలకైతే ఆయా పాత్రల జీవన యాత్ర మొత్తం మనోగతమే. ఎక్కడా అది బెసగదు. మొదటినుంచి చివరదాకా ఆ మనోగతి చొప్పున అవి సాగిపోతాయి. నాబోటి అసంతృప్త రచయిత, యజమాని లాగా ఆ పాత్రని కాసేపు అటు తిరగమంటాడు, అంతలోనే ఇటు మెల్లగా నడవమని, కాదు కాదు, అటు లగెత్తమని, ఇదుగో ఈ మాటలు కాదు, ఆ పలుకులు వల్లించమని నానా తిప్పలు పెడతాడు. చూసి చూసి, 'ఇక చాల్లే సంబడం' అని అది తోచిన నాలుగు ముక్కలు చెప్పేసి, 'వీడ్కోలు' చెప్పి నచ్చిన దారిన వెళ్లిపోతుంది. ఇక సదరు 'యజమాని' హాయిగా పడక్కుర్చీలో జేరగిల బడతాడు! కనుకనే రచనాక్షేత్రంలో కొంత దూరం వెళ్లినాక, పాత్రలు తమ మాట వినటం లేదని, వాటి దారి అవి చూసుకున్నాయనీ రచయితలు అనటం కద్దు.హృదయానుభూతి గాఢత గల రచయితకు, అతని పాత్రలకు మధ్య ఒక మానసిక, భావోద్వేగ సంబంధం ఏర్పడుతుందనుకుంటాను. విశిష్ట పాత్రలు రచయితకు కోల్పోరాని వాస్తవ వ్యక్తులుగా, అంతరంగ స్నేహితులుగా మారతాయి. కనుమోడ్పులో, మెలకువలో అతని పక్కనే ఉంటాయి. వాటి ఊపిరి అతనికి సోకుతుంటుంది. రచన ముగిసినా ఆ బంధం తెగదు. అట్లా పాత్రలతో ఆ ఆత్మీయత చదువరులకూ ఏర్పడుతుంది. వాటిని వాళ్లెప్పటికీ కోల్పోరు. ఇక నైపుణ్యం గల నిర్మమకార రచయితలు సాధారణంగా తమ పాత్రలతో వ్యక్తిగత భావోద్వేగాలను మేళవించరు. కథనం మీద వాటి 'పెత్తనం' ఒప్పుకోరు. అక్కడ వాళ్లకున్న బాధ్యత పాత్రలను ఉన్నవి ఉన్నట్లు చూపించటం మాత్రమే గాని వాటితో కలిసి మెలగటం కాదు. కనుక వాటి ఊపిరి తాకనంత కాస్త ఎడంగా నిలబడతారు. అది దోసతీగ బంధం. అది అన్నాడు అంటే పాత్రల సంవేదనలతో రచయిత తన భావోద్వేగాలను మేళవించకపోవటం. ఈ 'రసాత్మక' దూరం పాత్రలను మరింత సమంగా చిత్రించేటందుకు సాయపడవచ్చు. కాగా, వృత్తిపర/ వ్యాపార రచయితలకు పాత్రలతో యాంత్రిక సంబంధం తప్ప ఎలాంటి హృదయ సంబంధం ఉండదు. అది వాళ్లు పాత్రలకు ఆమడ దూరంలో నిలబడతారు. 'అవసరం' అనుకుంటే వాటిని నయానా భయానా ఏ ఏట్లోనో దూకించగలరు!

## దొంగలు దొరికిపోతారనే సతీష్ కుమార్ హత్య

మొదటి పేజీ తరువాయి

**దోపిడీ, దర్యాప్తుపై అనుమానాలు:**

తిరుమల ఏడుకొండల వారిని కోట్లాది మంది భక్తులు మత సామరస్యానికి ప్రతీకగా భావించి పూజిస్తారని, అయితే ఈ పవిత్ర క్షేత్రంలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కుట్రలు, దోపిడీ ప్రయత్నాలు భక్తులను తీవ్ర మనస్తాపానికి గురిచేశాయని తెలిపారు. 2023, ఏప్రిల్ 29 రాత్రి 11 గంటలకు నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 19/2023 కింద సెక్షన్లు 379, 381 ఐపీసీ కింద కేసు నమోదు అయినట్లు తెలిపారు.

వందల కోట్ల చోరీ కేసు విషయంలో, చిన్న దొంగతనాలకు కూడా పెద్ద సెక్షన్లు వేసే ప్రభుత్వం, ఈ భారీ కేసులో తగిన సెక్షన్లు నమోదు చేయకుండా వ్యవహరించడం, కేసును దర్యాప్తు చేసిన తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. సాధారణంగా చిన్న కేసుల్లో కూడా ఛార్జిషీట్ దాఖలు చేయడానికి నెలలు సమయం తీసుకునే పోలీస్ శాఖ, ఈ వంద కోట్ల ఫారిన్ కరెన్సీ చోరీ కేసులో కేవలం నెల రోజుల్లోనే (ఏప్రిల్ 29న కేసు ఫైల్ అయితే, మే 31న) తిరుపతి రెండో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీట్ వేయడాన్ని ప్రశ్నించారు. ఇంత వేగంగా ఛార్జిషీట్ వేయడానికి ఎవరి ఆదేశాలు ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు.

**రాజీ వ్యవహారం, అనుమానాస్పద మరణం**

అంతేకాకుండా 2023 జూన్ 1న ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టుకు వెళ్లి ఈ కేసును రాజీ పడుతున్నామని జాయింట్ మెమో ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వేలాది మంది భక్తుల మనోభావాలకు, కానుకలకు సంబంధించిన కేసును రాజీ చేసుకోవడానికి సతీష్ కుమార్ లేదా వైసీపీ నాయకులు ఎవరు అని ప్రశ్నించారు. ఈ రాజీలో భాగంగా నిందితుడు రవికుమార్ రూ. 14.5 కోట్లు విలువ చేసే ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లుగా చూపించి రూ. 100 కోట్ల దోపిడీని మాఫీ చేయడానికి ప్రయత్నించారని తెలిపారు. విజిలెన్స్ రిపోర్ట్‌లు కూడా ఉన్నత అధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీ చేసుకున్నారని చెప్తున్నట్లు తెలిపారు.

ఈ కేసులో నిందితుడిపై సాక్ష్యం చెప్పడానికి, విచారణకు సహకరించడానికి వస్తున్న క్రమంలో విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ దారుణంగా మరణించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో వివేకానంద రెడ్డి కేసులో జరిగినట్లుగానే ఈ మరణాన్ని కూడా గుండెపోటు, ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారని, ఇది కూడా వాస్తవమేనని అన్నారు. సతీష్ కుమార్ సోదరుడు ఇది హత్యే అని ప్రకటన ఇచ్చినా వైసీపీ నాయకులు, భూమన కరుణాకర్ రెడ్డి పోలీసుల కంటే ముందే ఇది ఆత్మహత్య అని ప్రకటించడంపై అనుమానం వ్యక్తం చేశారు.

ఈ కేసును వందల కోట్ల భక్తుల మనోభావాలకు సంబంధించిన కేసుగా పరిగణించి లోతుగా దర్యాప్తు జరిపి, దోషులను ప్రజల ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం తప్పకుండా ఈ దోషులందరినీ బయటపెడుతుందని తెలిపారు. ఈ కేసులో దోషులు ఎంతటి వారైనా సరే వారిని వదలకుండా ప్రభుత్వం చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## చంద్రబాబు, లోకేష్ కృషి ఫలితమే భారీ పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి

విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో వైసీపీ నాయకులకు మింగుడు పడటం లేదని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో 17 నెలల్లో 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, విశాఖ సమ్మిట్‌లో ఏకంగా 13.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దాదాపు 16 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం సమ్మిట్ నిర్వహించిందని తెలిపారు. దీనికి హర్షించాల్సింది పోయి వైసీపీ దొంగల ముఠా ఓర్వలేక, సాక్షి పాంప్లెయిట్‌లో విష ప్రచారం చేస్తోందని ఆమె మండిపడ్డారు.

గతంలో 2014-19 మధ్య 5.5 లక్షల ఉద్యోగాలు ప్రత్యక్షంగా కల్పించారని, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్ రాజా, జాకి, కియా వంటి పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. కానీ 2019-24 మధ్య పరిశ్రమలన్నింటినీ జగన్ వెళ్లగొట్టారని, పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో జగన్ విఫలమయ్యారని విమర్శించారు. పరిశ్రమలకు కావాల్సిన అన్ని వసతులను సీఎం చంద్రబాబు కల్పించడంతో ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. నీటి వసతి, ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ, విద్యుత్ సౌకర్యం వంటి అనేక సౌకర్యాలను కల్పిస్తామని భరోసా కల్పించడంతోనే నేడు రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని తెలిపారు. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, లోకేష్ కృషి, సంప్రదింపులతో పారిశ్రామికవేత్తలు నమ్మి ఏపీకి పరిశ్రమలు వచ్చాయన్నారు.

వైసీపీ హయాంలో ఉద్యోగాలు లేవని, 4100 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని, యువతను డ్రగ్స్, గంజాయిలకు బానిసలు చేసి భవిష్యత్తును నాశనం చేశారని తెలిపారు. వైసీపీ హయాంలో కదిరిలో గొడ్డలి పరిశ్రమ, పులివెందులలో బాంబుల పరిశ్రమలు పెట్టారని, కియా అనుబంధ సంస్థలను బెదిరించి తరిమేశారని ఎద్దేవా చేశారు. నేడు ఉత్తరాంధ్రకి గూగుల్తో పాటు అనేక ఐటీ కంపెనీలను, రాయలసీమలో సోలార్ ప్లాంట్, డ్రోన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌తో సహా వేల కోట్ల పెట్టుబడులు లోకేష్ తీసుకొచ్చారని తెలిపారు. అన్ని జిల్లాల సమాన అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ సీఐఐ సమ్మిట్‌లో అదే స్పష్టమైందని తెలిపారు. దాదాపు 12 రంగాల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 613 ఎంఓయూలతో 16 లక్షల ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేశారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన నారా లోకేష్, పరిశ్రమలకు ఏం కావాలో పూర్తి అవగాహనతో కృషి చేయటం వల్లే పెట్టుబడిదారులు ముందుకు వచ్చారని తెలిపారు. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా మంత్రి లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

## ఓటు చోరీపై నిరసనలు తెలుపుతాం: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతోపాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తివంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. దేశవ్యాప్తంగా ఓటుచోరీపై నిరసనలు ఉద్ధృతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాగే, సౌదీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాత్రికులకు యూత్ కాంగ్రెస్ నివాళులర్పించింది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. కేబినెట్ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లుకు కేబినెట్ ఆమోదించినట్లు చెప్పారు. అంతేకాకుండా గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లుకు కేబినెట్ ఆమోదించిందన్నారు.

" ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని నిర్ణయించింది. ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించాం. అందెశ్రీ స్మృతి వనం ఏర్పాటు చేస్తాం. పాఠ్య పుస్తకాల్లో అందెశ్రీ రాసిన తెలంగాణ గీతం పెడతాం. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించాం. పార్టీ పరంగానూ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మొదట గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించాం. 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి వచ్చే ఏడాది మార్చి 31తో ముగియనుంది. అప్పటిలోగా ఎన్నికలు పూర్తికాకపోతే.. గ్రామాలకు రావాల్సిన దాదాపు రూ. 3వేల కోట్ల నిధులు కోల్పోతాం.

హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం.. 50శాతం రిజర్వేషన్ల పరిధికి మించకుండా ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. డెడికేటెడ్ కమిషన్ బీసీలకు 42 శాతం ప్రకారం రిజర్వేషన్ల జాబితాను ఇప్పటికే ఇచ్చింది. దాని ఆధారంగానే ఎన్నికల ప్రక్రియ కూడా మొదలైంది. అయితే, కోర్టులో కేసులు పడటంతో ఎన్నికల ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచి పోయింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల సంఖ్యపై డెడికేటెడ్ కమిషన్ నుంచి నివేదిక కోరాలని కేబినెట్ తీర్మానించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై కోర్టు తీర్పులు కొలిక్కి వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై కేబినెట్ తదుపరి నిర్ణయం తీసుకుంటుంది.

ఎస్ఆర్ఎస్పీ స్టేజ్2 మెయిన్ కెనాల్‌కు మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు పెట్టేందుకు మంత్రివర్గం ఆమోదించింది. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న ఇండస్ట్రియల్ ల్యాండ్‌ను మల్టీ యూజ్ జోన్స్‌గా మార్చేందుకు రూపొందించిన ' హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రజా ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది" అని పొంగులేటి పేర్కొన్నారు. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది.

## సౌదీ రోడ్డు ప్రమాదం.. ఒకే కుటుంబంలో 18 మంది మృతి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది మృతి చెందారు. నసీరుద్దీన్ ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగి. తన కుటుంబ సభ్యులతో కలిసి మక్కా యాత్రకు వెళ్లారు. అంతలోనే ఈ ఘోర ప్రమాదం వారి కుటుంబాన్ని కబళించింది. విషయం తెలుసుకున్న నసీరుద్దీన్ బంధువులు, స్నేహితులు అతడి నివాసం వద్దకు చేరుకున్నారు. ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి.బాధితకుటుంబ బంధువులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్.. నసీరుద్దీన్ ఇంటికి వెళ్లి ఆయన బంధువులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఆ దిశగా చర్యలు మొదలు పెట్టినట్లు చెప్పారు. మరోవైపు నసీరుద్దీన్ ఇంటి వద్ద రోధనలు మిన్నంటాయి. ఒకే కుటుంబంలో 18 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని నమ్మలేకపోతున్నామంటూ ఆయన బంధువులు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు 18 మంది అంత్యక్రియలను సౌదీలోనే నిర్వహించనున్నట్లు నసీరుద్దీన్ బంధువులు పేర్కొన్నారు. మరోవైపు ఇదే ప్రమాదంలో.. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ పరామర్శించారు.సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీళ్లంతా హైదరాబాద్ వాసులేనని తెలంగాణ హజ్ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. మృతి చెందిన వారిలో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం నాలుగు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా ఈనెల 9న హైదరాబాద్ నుంచి వీరంతా ఉమ్రాకు బయల్దేరారు. విజయవంతంగా మక్కా యాత్ర పూర్తిచేసుకుని మదీనాకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు 25 కి.మీ దూరంలో బస్సు-డీజిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి.

## సౌదీ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: సౌదీ అరేబియాలో జరిగిన ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. రియాద్‌లోని ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ కావాల్సిన సహాయం అందిస్తున్నాయని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

యాత్రికులతో వెళ్తోన్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 45 మంది సజీవ దహనమయ్యారు.

మరిన్ని వివరాలు సేకరిస్తున్నాం: కిరణ్ రిజిజు

సౌదీ అరేబియాలోని మదీనా-మక్కా హైవేపై జరిగిన విషాదకరమైన బస్సు ప్రమాదంలో భారతీయ యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం నన్ను తీవ్రంగా బాధించింది. మన రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు చేస్తున్నాం. వారు మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. సాధ్యమైన అన్నిరకాల సహాయసహకారాలు అందిస్తున్నాం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. ఈ కష్ట సమయంలో దేవుడి వారికి ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

## సీఎం రేవంత్ తీవ్ర దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఘటనపై పూర్తి వివరాలు సేకరించాలని సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిని ఆదేశించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సౌదీ ఎంబసీతో మాట్లాడాలని ఆదేశించారు. సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు. మరోవైపు బస్సు ప్రమాదం దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.

సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం: 45 మంది హైదరాబాదీలు మృతి

కంట్రోల్ రూమ్ నంబర్లు:

తెలంగాణ సచివాలయంలో: o91 79979 59754, o91 99129 19545.

జెడ్డాలోని భారతీయ ఎంబసీలో: 80024 40003

రియాద్‌లో భారత ఎంబసీతో మాట్లాడా: ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

సౌదీలో బస్సు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు మృతి చెందడంపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రియాద్‌లో భారత ఎంబసీతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రమాద ఘటనపై వివరాలు సేకరించాలని వారిని కోరామన్నారు. హైదరాబాద్‌కు చెందిన రెండు ట్రావెల్ ఏజెన్సీలతోనూ కాంటాక్ట్ అయినట్లు చెప్పారు. యాత్రికులు మక్కా నుంచి మదీనాకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనలో చనిపోయిన వారి మృతదేహాలను భారత్‌కు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్‌ను కోరారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యాత్రికులతో వెళ్తోన్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో 45 మంది సజీవదహనమయ్యారు. మృతులంతా హైదరాబాదీలే.

## సౌదీ బస్సు ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పవన్ కల్యాణ్, లోకేశ్ సంతాపం

సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## శ్రీవారి ఆర్జిత సేవ..

### ఫిబ్రవరి టికెట్ల కోటా విడుదల 18న

మొదటి పేజీ తరువాయి

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.

అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు విడుదల చేస్తారు.

వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటా విడుదల 24న



మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశదర్శనం రూ. 300 టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని తితిదే ఓ ప్రకటనలో కోరింది.

తెలుగు-వెలుగు
మంగళవారం నవంబర్ 18 2025

# కూకట్పల్లి ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిహెచ్.గిరిసాగర్ ఎన్నిక.



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇందిరా నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన సిహెచ్.గిరిసాగర్ విజయం సాధించారు. స్థానికంగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా కే.పరుశరాం విజయం సాధించారు. కోశాదికారిగా ఎమ్.చక్రవర్తి విజయం సాధించారు.ఈ సందర్భంగా ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులకు పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, శ్రేయోభిలాషులు ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలిపారుఎలక్షన్ కమిటీ వారు శుభాకాంక్షలు తెలిపి సర్టిఫికెట్ అందజేశారు.

## రోడ్డు పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందించండి... కార్పొరేటర్ దొడ్ల



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ మహాత్మా గాంధీ నగర్ లో 40 ఫీట్ రోడ్డు గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం కార్పొరేటర్ కాలనీలో పర్యటించి, రోడ్డు సమస్యలు పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించి రోడ్డుపైన గుంతలు లేకుండా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ 40 ఫీట్ రోడ్డు ఇప్పటికే శాంక్షన్ లో ఉంది కాబట్టి త్వరలో నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు మొదలుపెట్టి కొత్త రోడ్డును నిర్మిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడ్ల శ్రీనివాస్, చిన్నోళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, నాగేష్, గిరి, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ లో చాయ్ వెన్యూ కడక్ పునేరి చాయ్ ఘనంగా ప్రారంభం. .

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వద్దేపల్లి రాజేశ్వరరావు...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ప్రారంభమైన చాయ్ వెన్యూ కడక్ పునేరి చాయ్ గ్రాండ్ ఓపెనింగ్ వేడుక సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి హాజరై ప్రారంభించారు. నిర్వాహకుల ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిథి వద్దేపల్లి రాజేశ్వరరావు ని చాయ్ వెన్యూ ప్రోపరేటర్ రమేష్ ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.
ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఇలా చిన్న వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయంమని, వ్యాపారంలో నాణ్యతను శుభ్రతను పాటించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి, వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని చాయ్ వెన్యూ యజమాని రమేష్ ని అభినందించి ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో మిత్రులు రవి ,ఇతర విశిష్ట అతిథులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత అరవింద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కేపీహెచ్బీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ హేమ దుర్గ భవన్ ఆఫీసులో ఘనంగా జరిగాయి. టిపిసిసి ఉపాధ్యక్షుడు,కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అరవింద్ రెడ్డిని ఆశీర్వదించి బర్తడే కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ ప్రోత్సాహం ఉంటుందని పార్టీ అధికారంలోకి వచ్చాక చాలామంది కార్యకర్తలకు నాయకులకు పదవులు లభించాయని, భవిష్యత్తులో కష్టపడే కార్యకర్తలకు మరిన్ని పదవులు లభిస్తాయి అని, వారికి నా అండదండలు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి ,నితీష్ గౌడ్, రాజు ముదిరాజ్,మనోజ్ కుమార్, సింగం పవన్, సాయి వర్మ ,ఉపేంద్ర, నాగేశ్వరరావు, శేషు ,ఆనంద్, అంజి పాండురంగ రాజ్ కుమార్,జమీర్, నజీర్ ,షఫీ ,బషీర్, సుల్తాన్ , మోయిస్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో ఘనంగా యాదవ సంఘం కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కె.పి.హెచ్.బి గోవర్ధన గిరి ఆలయం వద్ద యాదవ కూకట్‌పల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
“మన యాదవ సోదరులు కార్తీకమాస వనభోజనాలను ఎంతో ఆనందంగా నిర్వహించుకోవడం నిజంగా ప్రశంసనీయం అన్నారు. వనభోజనాలు, సమావేశాలు మాత్రమే కాకుండా, మనందరం కలసి ఒక బలమైన కమిటీని ఏర్పాటు చేయాలనీ ఆ కమిటీ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న యాదవ కుటుంబాలను గుర్తించి, వారి ఆరోగ్యం, విద్య మిగతా అవసరాల విషయాల్లో సహాయాన్ని అందించి, వారికి అభివృద్ధి దిశగా తోడ్పాటు అందించాలని సూచించారు. అలాగే
నా వంతు సహాయం, సహకారం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందనీ ఏ సమస్య ఉన్నా నిరభ్యంతరంగా నా దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మహేష్ యాదవ్, రామచంద్ర యాదవ్, నాగరాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శంకర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రమణ, వికాస్, వెంకట సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు, యాదవ సోదరులు, సోదరీమణులు నర్సింగ్ విజయలక్ష్మి, వాసుకి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల నిర్వహణపై ఆగ్రహించిన ఎమ్మెల్యే జారె



**17.11.2025 - సోమవారం**
ములకలపల్లి మండలం కమలాపురం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ నిర్వాహణపై అసహనం వ్యక్తం చేశారు,విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.విద్యార్థుల రిజిస్టర్ లో అవకతవకలను గుర్తించి పద్ధతి మార్చుకోవాలని ఇదే చివరి అవకాశమని హెచ్చరించారు
అలాగే మెనూ ప్రకారం భోజనం అందించాలని నాసిరకం కూరగాయలు సరుకులు వాడితే తమరిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు, పాఠశాల పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.
ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చవద్దని యాజమ్యాని హెచ్చరించార..

## వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా సాముహిక ఉమామహేశ్వర వ్రతాలు, సాముహిక ఇష్ట లింగ పూజా, లింగ ధారణ కార్యక్రమం...

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వీరశైవ లింగాయత్ సమాజం కూకట్పల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరములాగే ఈ సంవత్సరం కూడా కార్తీక మాసం చివరి ఆదివారం రోజున సాముహిక ఉమామహేశ్వర వ్రతాలు, సాముహిక ఇష్ట లింగ పూజా,లింగ ధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఇతర నాయకులు సమాజ పెద్దలు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్తీక భోజనాలతో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... వీర శైవ లింగాయత్ సమాజం సభ్యులు ఒక ఐక్యతతో ఇలాంటి మంచి కార్యక్రమాలని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సమాజ పెద్దలు ఇంతటి మహత్తర కార్యక్రమాలు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించడం ప్రశంసనీయమని కూకట్పల్లి సమాజం కార్యవర్గ బృందాన్ని అభినందించారు.

## పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం - భీమ్ భరత్”



**తెలుగు వెలుగు నవంబర్ 17**
శంకర్ పల్లీ మండలం చందిప్ప గ్రామ వాసి, మొగులయ్య , లక్ష్మీ లి వారికి ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన లి”ఇందిరమ్మ ఇంటిని” చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లిపామేన భీమ్ భరత్ ప్రారంభించి వారికి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి ఆయా దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించారు..ఈ సందర్భంగా భీమ్ భరత్ గారు మాట్లాడుతూ... సొంతిల్లు ఓ భరోసా మనకంటూ ఓ గూడు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని.. అసంతృప్తి అనేదే ఉండదని గట్టి నమ్మకం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , జాతీయ నాయకులు షేర్ అనంత రెడ్డి, శంకర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, శంకర్, బద్దం కృష్ణారెడ్డి , శ్రీనాథ్ , సమీ, శివ , ప్రశాంత్ రెడ్డి , సేవాదళ్ మండల నాయకులు ఈశ్వర్ , శంకర్ , మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు -



**ఉమ్మడి వరంగల్ తెలుగు వెలుగు**
గ్రంథాలయం వారోత్సవాలలో 4వ రోజులో భాగంగా ఈరోజు కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీలో పుస్తక ప్రదర్శనను కేయూ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రో,ఎస్. రమణ ప్రారంభించారు. అదేవిధంగా కేయూ హాస్టల్స్ డైరెక్టర్ ప్రో,LP. రాజ్ కుమార్ విద్యార్థులకు ప్లేగరిజం మరియు వ్యక్తిత్వ నిర్మాణంపై అవగాహన కల్పించారు, పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఎప్పటికప్పుడు మారుతున్న అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకుని దాని పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. మరో అతిథి ప్రో, భారవి శర్మ మాట్లాడుతూ పోటీపరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఇంచార్జ్ పి. ఇసాక్ ప్రభాకర్, లైబ్రరీ అసిస్టెంట్ టి.జావెర్ గ్రంథాలయ సిబ్బంది టి.రమేష్, జి.శ్రీనివాస్, ఎస్. చంద్రమోహన్, పి.ఇందిర మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గిగ్ వర్కర్స్ బిల్లు ఆమోదం

**- రాష్ట్రమంత్రి వివేక్ వెంకటస్వామి**




**హైదరాబాద్,తెలుగు వెలుగు**
తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం గిగ్ వర్కర్స్ బిల్లును ఆమోదించినట్టుగా మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.
మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాతో మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ సూచన మేరకు గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించామని తెలిపారు.
ప్రభుత్వం అందించే లబ్ధులను పొందాలంటే గిగ్ వర్కర్లు తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.
గిగ్ వర్కర్స్ బిల్లును త్వరలో అసెంబ్లీకి తీసుకెళ్తామని, ఆమోదం అనంతరం గిగ్ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్ష రక్షణ కల్పిస్తుందని చెప్పారు.
సిగాచి వర్కర్ల సమస్యలపై మాట్లాడుతూ ఇప్పటి వరకు 40 లక్షల నుండి 50 లక్షల వరకు పరిహారం చెల్లించామని, మిగిలిన పెండింగ్ అంశాలపై త్వరలో జరగనున్న సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు

## వడ్లూర్ బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మోడీ కానుక




**- 30 మంది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ....**

**బెజ్జంకి, తెలుగు వెలుగు**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మోడీ కానుకగా సోమవారం బెజ్జంకి మండలంలోని వడ్లుర్ బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 30 సైకిళ్లను అందజేశారు.
జెడ్పీఎస్ ప్రధానోపాధ్యాయులు గోపి కృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సౌజన్యంతో సమకూర్చిన సైకిళ్లను మండల బిజెపి నాయకులు సమక్షంలో సైకిళ్లును విద్యార్థులకు అందజేశారు.
ఈ కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బీజేపీ బెజ్జంకి మండల అధ్యక్షులు కొలిపాక రాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం గౌడ్, మండల నాయకులు గైని రాజు, సంగ రవి, సాన వేణు, లంకల కిశన్ రెడ్డి, జిల్లా అనిల్, పులి శ్రీకాంత్, కొర్వి అమర్, బుర్ర క్రాంతి, వెంకట రెడ్డి, అన్నాడి అజిత్ రెడ్డి, మంకాలి స్వామి తదితరులు హాజరయ్యారు.
ఉపాధ్యాయులు పుల్లూరు ప్రభాకర్, అమరేంద్ర ప్రసాద్, ఒడ్డె భారత్ రెడ్డి, జీ. పరమేశ్వర్ రెడ్డి, హరి శ్రీనివాస్, టి. రాజేందర్, డి. రాధిక, హేమలత తదితరులు పాల్గొన్నారు.
అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కూడా కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.
విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రయాణ సౌలభ్యం కోసం కేంద్ర మంత్రి అందించిన ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలి

**యైటింక్లయిన్ తెలుగు వెలుగు**
సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలని జిఎం బండి వెంకటయ్య సూచించారు. సోమవారం కాన్పరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
ఈఎస్ఐ చట్టం (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ యాక్ట్) అమలు విషయంపై విస్తృతంగా చర్చించడంతో పాటు, కాంట్రాక్టర్ ఉద్యోగులకు లభించే లాభాలు, సౌకర్యాలు మరియు కాంట్రాక్టర్లు తప్పనిసరిగా అమలు చేయవలసిన నిబంధనలు వివరంగా తెలిపారు. ఉద్యోగుల సామాజిక భద్రత, వైద్య సదుపాయాలు, కుటుంబ సంక్షేమం దృష్ట్యా ఈఎస్ఐ చట్టం అమలు ఎంతో కీలకమని జీఎం పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల విషయంలో రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవాలి

» జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, బీసీ-జేఏసీ సమన్వయకర్త గుజ్జ సత్యం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 17**
స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీలు)కు ఇచ్చిన 42శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, బీసీ-జేఏసీ సమన్వయకర్త గుజ్జ సత్యం అన్నారు. సోమవారం కాచిగూడ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుతం అవలంబిస్తున్న విధానం "చాలా ఆందోళనకరంగా" ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సమాజానికి ద్రోహం చేశారని ఆయన ఆరోపించారు. "2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అయ్యే 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో బిల్లును ఆమోదించిన తర్వాత కూడా, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు ఆదేశాల కారణంగా ఏర్పడిన అడ్డంకుల కారణంగా ప్రభుత్వం దానిని అమలు చేయడంలో విఫలమైంది" అని సత్యం అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు వాగ్దానం చేసిన కేటగిరీ ఆధారిత 42శాతం కోటాకు బదులుగా "పార్టీ ఆధారిత" 50శాతం రిజర్వేషన్ మోడల్‌ను పరిశీలిస్తున్నట్లు ఇటీవలి మీడియా నివేదికలు చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

"బీసీలకు 42శాతం రిజర్వేషన్ అనేది కేవలం ఎన్నికల హామీ మాత్రమే కాదుబీ ఇది చారిత్రాత్మక న్యాయం మరియు సమాజం ఎదుర్కొంటున్న దశాబ్దాల రాజకీయ మరియు సామాజిక అన్యాయానికి కనీస పరిష్కారమని అన్నారు. కోర్టు స్టే ఇచ్చిన తర్వాత కూడా, ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ పరిమితిని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో బలమైన కేసు వేయాలి. అలా చేయడంలో విఫలమైతే బీసీలు మళ్లీ మోసపోయారని అర్థం" అని ఆయన నొక్కి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తగ్గిపోతున్న అడుగుజాడలపై దృష్టిని ఆకర్షిస్తూ, ఇటీవలి బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ దాదాపు తుడిచిపెట్టుకు పోయిందని అన్నారు. ఉత్తర భారతదేశం అంతటా సామాజిక మద్దతును కోల్పోయిందని గుజ్జ సత్యం ఎత్తి చూపారు.

"నేడు కాంగ్రెస్ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలకే పరిమితమైంది. ఇక్కడ తన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైతే, ఈ బలమైన ప్రదేశాలలో కూడా బిజెపికి తలుపులు తెరుస్తుంది. ఇటీవలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయం కాంగ్రెస్ విజయం కాదు, పెరుగుతున్న బిసి ప్రకటనకు చిహ్నం" అని ఆయన వ్యాఖ్యానించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చేసిన 21 బిసి వాగ్దానాలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడానికి మరియు రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో బిసి రిజర్వేషన్లను చేర్చడానికి అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సంక్షోభాన్ని పరిష్కరించడానికి రాహుల్ గాంధీ వ్యక్తిగత జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు."బీసీల డిమాండ్లను నెరవేర్చకపోతే, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తప్పనిసరిగా బిసి సమాజం ఆగ్రహాన్ని ఎదుర్కొంటుంది" అని గుజ్జ సత్యం హెచ్చరించారు.

# బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సన్మానించిన మంత్రి వాకాటి శ్రీహరి

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 17**
తెలంగాణ బ్యాడ్‌మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక, మత్స్య శాఖా మంత్రి వాకాటి శ్రీహరి హన్మకొండ లో సన్మానించారు.



ఈ సందర్భంగా మంత్రి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలో బ్యాడ్‌మెంటన్ షటిల్ క్రీడల అభివృద్ధికి తనదైన శైలితో పనిచేస్తూ యువ క్రీడా కారులను ప్రోత్సాహించడము, దేశంలో జరిగే జాతీయ షటిల్ పోటీ క్రీడల్లో స్వతహాగా తను పాల్గొనడం, ఇతర క్రీడాకారులను అధిక సంఖ్యలో వరంగల్ హన్మకొండ జిల్లాల నుండి తెలంగాణ రాష్ట్ర పక్షాణ పాల్గొనడము అభినందనీయమని వాకాటి శ్రీహరి తెలపారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల పైన ప్రత్యేక శ్రద్ధతో అధిక బడ్జెట్ కెటాయించి, మౌళిక వసతుల ఏర్పాటు చేయడం జరుగుతుందని, వివిద క్రీడల్లో రాణించిన క్రీడాకారులను తగిన గుర్తింపు ఇస్తూ ప్రభుత్వం ప్రోత్సహించడం జరిగితుందని తెలిపారు.

# రాజకీయ భీష్ముడు కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు

» జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు అర్జున్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 17**
తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రస్థానానికి కొత్త దిశను చూపించిన నిబద్ధత కలిగిన నాయకుడు, ప్రజాసేవలో నిస్వార్థంగా పనిచేసే మాజీ మంత్రి, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు రాజకీయ భీష్ముడు లాంటివారని, ఆయనకు సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం గర్వంగా ఉందనీ హుజురాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ పేర్కొన్నారు. దేశ సేవలో ఇండియన్ ఆర్మీలో కీలక బాధ్యతలు నిర్వహించి, తరువాత



రాజకీయ రంగంలోనూ అదే క్రమశిక్షణ, ధైర్యం, దూరదృష్టితో ముందుకు సాగిన నాయకుడు కెప్టెన్ అని అన్నారు. కెప్టెన్ తెలంగాణ ఉద్యమ ప్రారంభ దశలనుంచి కీలక పాత్ర పోషించి, టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ బలోపేతానికి తన సేవల్ని అంకితం చేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలను ధైర్యంగా మాట్లాడి, రాష్ట్రాభివృద్ధి పట్ల కట్టుబాటు చూపుతూ ఎన్నో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారనీ అర్జున్ గుర్తు చేశారు. విద్యా అభివృద్ధి, సామాజిక సేవ, యువతను ప్రోత్సహించడం, ప్రతి రంగంలో ఆయన చూపిన దిశా నిర్దేశం ఆదర్శ ప్రాయమైనదన్నారు. అందుకే ఆయన్ని ప్రజలు ప్రేమతో "రాజకీయ బేష్మడు" అని పిలుస్తున్నారనీ ఈ సందర్భంగా, తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ వీ అర్జున్ పేర్కొన్నారు. కెప్టెన్ వి లక్ష్మీకాంతరావును కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కెప్టెన్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, మరెన్నో రాజకీయ విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# విజయవంతంగా 20వ జాతీయ కరాటే పోటీలు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 17**
జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ఆదివారం బషీర్ బాగ్ లోని ఎల్.బి. ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 20వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 పోటీలు విజయవంతంగా జరిగాయి. దేశవ్యాప్తంగా 9 రాష్ట్రాల నుండి 850 మంది కరాటే విద్యార్థులు, కోచ్‌లు, అథ్లెట్లు పాల్గొని పోటీలను అత్యంత ఉత్కంఠ భరితంగా మార్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా అధ్యక్షతన డా. సౌమ్యా మిశ్రా ఐపీఎస్ కరెక్టే పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా మాట్లాడుతూ.. "ఇలాంటి జాతీయ స్థాయి కరాటే పోటీలు కేవలం క్రీడాకారుల ప్రతిభను మాత్రమే కాకుండా, ముఖ్యంగా బాలికలు, మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించటంలో అపూర్వమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ రోజు సమాజంలో మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారని వారికి శారీరక శక్తి మాత్రమే కాదు, మానసిక బలం కూడా సమానంగా అవసరమని అన్నారు. స్వీయ రక్షణ ఒక నైపుణ్యం మాత్రమే కాదు, అది ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ తన జీవితంలో కలిగి ఉండాల్సిన హక్కు అని పేర్కొన్నారు. జివిఆర్ కరాటే అకాడమీ ఇలాంటి శక్తివంతమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. అమ్మాయిలు ధైర్యంగా ముందుకు రావాలని

పేర్కొన్నారు. ప్రత్యేక అతిథులుగా హిమాయత్‌నగర్





కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, లయన్స్ క్లబ్ 320డి ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. విజయలక్ష్మి, తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.
అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సెన్సైలకు ఉచిత యాక్సిడెంట్ అండ్ మెడికల్ పాలసీ, బ్లేజర్లు, పాల్గొనేవారికి ఆకర్షణీయమైన టీ-షర్టులు, పారా కరాటే ఆటగాళ్లకు ఉచిత ప్రవేశం, మెడికల్ క్యాంప్ వంటి ప్రత్యేక సదుపాయాలు అందించామని తెలిపారు. అండర్ 10 వయస్సు నుండి సీనియర్ డివిజన్ వరకు గర్ల్స్, బాయ్స్ కేటగిరీల్లో కాటా, కుమిటే పోటీలు అత్యంత ప్రతిభాపూర్వకంగా జరిగాయి. ఈ కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థుల అద్భుత మల్కామ్ ప్రదర్శన మార్చ్, పాస్ట్ నిర్వహించగా, అనంతరం ఆకర్షణీయమైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి.
గర్ల్స్ విభాగంలో వైష్ణవి అద్భుత ప్రతిభతో 'విజేత'గా నిలిచి ప్రేక్షకులను ఆకట్టుకోగా, బాయ్స్ విభాగంలో విశాల్ అత్యుత్తమ నైపుణ్యంతో 'విజేత'గా నిలిచి అందరి ప్రశంసలు పొందాడు.
వెటరన్ కేటగిరీలో కూడా పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్లస్ 40 ఏళ్ల విభాగంలో గజల్ పాషా విజేతగా నిలిచాడు. ప్లస్ 50 ఏళ్ల విభాగంలో లక్ష్మణ్ రావు అసాధారణ ప్రదర్శన చేసి మొదటి స్థానాన్ని సాధించారు. అదేవిధంగా, వెటరన్ వెపన్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా లక్ష్మణ్ రావునే విజేతగా నిలిచి తన అనుభవం, నైపుణ్యాన్ని మరొకసారి రుజువు చేశారు.
టోర్నమెంట్ మొత్తం శ్రద్ధగా, క్రమశిక్షణతో నిర్వహించబడగా, హాజరైన అతిథులు, తల్లిదండ్రులు, కోచ్‌లు జివిఆర్ కరాటే అకాడమీ నిర్వహణను అభినందించారు. యువతలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించే ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు మరింతగా జరగాలని కోరారు.

# మంత్రి సత్యకుమార్ పేరుతో నకిలీ టిటిడి లెటర్లు

» విజయవాడ కమిషనర్‌కు ఫిర్యాదు

**తెలుగు వెలుగు విజయవాడ,నవంబర్ 17**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేరుతో నకిలీ టీటీడీ లెటర్ల జారీపై విజయవాడ నగర కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజులుగా మంత్రి పేరుతో నకిలీ టీటీడీ లెటర్లు జారీ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు కమీషనర్ కు సోమవారం నాడు మంత్రి సత్యకుమార్ పీఏ ఫిర్యాదు చేశారు. అయితే, టీటీడీ ఫేక్ లెటర్ల విషయాన్ని మంత్రి కార్యాలయం దృష్టికి బాధితులు తీసుకొచ్చారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ పేరుతో ఉన్న నకిలీ టీటీడీ ఫేక్ లెటర్ల జారీపై దర్యాప్తు చేయాలని పోలీస్ కమీషనర్ కు ఫిర్యాదు లెటర్ ను మంత్రి పీఏ అందజేశారు. ఇక, కేసును రిజిస్టర్ చేసి దర్యాప్తు చేపడతామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు చెప్పారు. టీటీడీ ఫేక్ లెటర్లు ఇచ్చే వారి విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని కోరారు. బాధితులు మోసపోవద్దని కమిషనర్ రాజశేఖర్ బాబు కోరారు.

# అందెశ్రీ కి ఘనంగా నివాళులు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 17**
ప్రముఖ కవి ,తెలంగాణ జాతీయ గీతాన్ని రచించిన తెలంగాణ సాధన పోరాట యోధుడు, అందెశ్రీ ఆత్మకు శాంతి కలగాలని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తా నందు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.సంఘం ముఖ్య సలహాదారులు పసునూరి మనోహర్, సంఘం చైర్మన్ బొడ్డు దేవయ్య గారలు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నారు ....
అనంతరం పసునూరి మనోహర్ మాట్లాడుతూ అందెశ్రీ నిరక్షరాస్యులు కానీ తన చిన్నతనం నుండి బర్రెలను కాచుకుంటూ ఈ సమాజంలో ఉన్న ప్రకృతి అందాలను వీక్షిస్తూ తనకు వచ్చిన ఆలోచనలు పాటల రూపంలో పాడుతూ ప్రజల హృదయాలను చూర గోన్నారు.తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో తెలంగాణ ప్రజానీకాన్ని ఉర్రూతలు ఊగించి తెలంగాణ సాధించుటలో ముఖ్యపాత్ర పోషించినారు. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పాటను తెలంగాణ రాష్ట్ర జాతీయగీతం గా గుర్తింపు పొందినది.. అందెశ్రీ రాసిన పాట మాయమైపోతున్నారమ్మా మనిషన్న వారు మచ్చుకైనా కానరారు మానవత్వం ఉన్నవారు ...అనే పాట ఉభయ తెలుగు రాష్ట్రాలలో భారతదేశంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది..
ఈ పాట ప్రజల హృదయాలలో నిలిచిపోతుందని అన్నారు ...
బొడ్డు దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారు అందెశ్రీ గారికి ఇచ్చిన గౌరవాన్ని దళిత ప్రజానీకం మరువలేనిది అన్నారు..వారి కుమారునికి డిగ్రీ కాలేజీ లెక్చరర్ గా అందెశ్రీ స్మృతి వనం ఏర్పాటు చేయుటలో క్యాబినెట్లో చర్చించి చేస్తున్నందుకు అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కొండ్ర తిరుపతి ,కవంపల్లి మోహన్ రావు ,నద్దునూరి జానకిరామ్, రేణిగుంట్ల రమేష్, ఐలయ్య, నదునూరి శ్రీనివాస్, రాజేష్ ,నద్దునూరి రాజా లక్ష్మణ్, పోగుల శ్రీనివాస్ ,నద్దునూరి రాజేశ్వరరావు, శ్రీనివాస్, చిన్న తదితరులు హాజరై అందెశ్రీ గారికి నివాళులు అర్పిస్తూ.....
రాష్ట్ర ముఖ్యమంత్రి కి క్యాబినెట్ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేసినారు...

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు

– కొత్త గౌడ్‌లైన్స్‌లో ప్రభుత్వం జివో విడుదల

**తెలుగు వెలుగు అమరావతి,నవంబర్ 17**
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లా బదిలీలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్పౌజ్ గ్రౌండ్స్ ఆధారంగా ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్‌కు అనుమతిస్తూ కొత్త గైడ్‌లైన్స్‌తో పాటు జీవోను రిలీజ్ చేసింది. ఈ ఆర్డర్లు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సచివాలయ సిబ్బందికి ఉపశమనం కలిగించనున్నాయి. అయితే, ఈ బదిలీలు పూర్తిగా ఉద్యోగుల స్వచ్ఛంద రిక్వెస్ట్ ఆధారంగా మాత్రమే అమలు కానున్నాయి. అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అప్లికేషన్ సమర్పించాలని వెల్లడించింది. అయితే, ట్రాన్స్‌ఫర్లు రిక్వెస్ట్ బేసిస్ మీద మాత్రమే అర్హులు అని ఏపీ సర్కార్ తెలిపింది. హజ్‌బెండ్/ వైఫ్ ఇద్దరిలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండాలనే నిబంధన ఉంది. ప్రైవేట్ ఉద్యోగి అయితే స్పౌజ్ గ్రౌండ్స్ వర్తించదని పేర్కొనింది. ఇక,డిసిప్లినరీ లేదా ఏసీబీ కేసులు ఉన్నవారికి ట్రాన్స్‌ఫర్ కి అర్హత లేదన్నారు. అలాగే, నో డ్యూస్ సర్టిఫికేట్లు తప్పనిసరి చేసింది. మెరిట్ ర్యాంక్ ఆధారంగా సీనియారిటీ లిస్టులు ఉండనున్నాయి.

# సీఐటీయూ నంద్యాల జిల్లా 3 వ మహాసభలు కార్పొరేట్లకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వాలు

– మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ విమర్శలు

**తెలుగు వెలుగునంద్యాల,నవంబర్ 17**
కార్పొరేట్లకు బిజెపి కూటమి ప్రభుత్వాలు అనుకూలమని కార్మిక వర్గం చొరవతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విధానాన్నీ ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు.సీఐటీయూ నంద్యాల జిల్లా 3 వ మహాసభలు బేతంచెర్ల లో ప్రారంభమయ్యాయి. మహాసభలు ప్రారంభం సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎల్లయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో మాజీ ఎమ్మెల్యే, సిఐటియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ ఉత్పత్తితో కార్మికుల వేతనాలు ముడి పెట్టాలనే చంద్రబాబు ఆలోచన దుర్మార్గమైందని, ఉన్న పరిశ్రమ మొత్తం ఖర్చుల్లో వేతనాలు ఎంత శతమో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుసుకుంటే ఉక్కు పరిశ్రమ నష్టాలకు కార్మికుల పాత్ర ఉందా లేదా అనేది తెలుస్తుందని ఎం ఏ గఫూర్ అన్నారు. విశాఖ ఉక్కును కాపాడటమంటే కార్మికులను తీసి వేయడం కాదని విశాఖ ఉక్కుకు కేంద్రప్రభుత్వం నుండి గనులు కేటాయింపులు చేస్తే ఆ పరిశ్రమకు సహాయం చేసినవాడిగా చంద్రబాబు నాయుడు చరిత్రల్లో మిగిలిపోతారని గఫూర్ అన్నారు. ఆ పరిశ్రమను సైల్ లో విలీనం చేస్తే దాని మనుగడ కు గ్యారంటీ ఉంటుందన్నారు. విశాఖ ఉక్కు పట్ల చిత్త శుద్ధి ఉంటే చంద్రబాబు కేంద ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి సమస్యను పరిష్కారం చేస్తే సహాయం చేసినవాడవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు గత 25 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరణ చేయలేదని, దీనిపై సీఎం చంద్రబాబుకు
ఎలాంటి శ్రద్ధ లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సెస్సును వారి సంక్షేమనికి కాకుండా రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు మల్లించడం కార్మికులపై ప్రేమంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇటీవల సిఐఐ సదస్సు ద్వారా లక్షల కోట్లు పెట్టుబడులు సాధించామని గొప్పలు చెప్పుకోవడం కాదని అపరి శ్రమల్లో పని చేసే కార్మికుల సంక్షేమం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఆ స్పృహ చంద్రబాబు కు లేదని గఫూర్ విమర్శించారు. కేంద్రప్రభుత్వం కార్పొరేట్ అజెండాతో పెట్టుబడి దారులకు లాభాలు చేకూర్చుతూ కార్మికులకు మొండి చెయ్యి చూపించే అజెండా పాలనా సాగిస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మికుల హక్కులను హరించిన మోడీ ప్రభుత్వానికి చంద్రబాబు వత్తాసు పలుకుతున్నాడన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి కార్మిక చైతన్యంతో పోరాడినప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆ దిశగా క్షేత్రస్థాయిలో కార్మికులను ఐక్యం చేయడంలో సీఐటీయూ ప్రధాన భూమిక పోషించాలని ఎం ఏ గఫూర్ పిలుపునిచ్చారు. ప్రతినిధుల సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఎసు రత్నం, శోభ రాణి , తోట ముద్దులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆలమూరు నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశెట్టరు. మహాసభలో జిల్లా లోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుల బంగారం బిస్కెట్ల పట్టివేత

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబర్ 17**
విమానాశ్రయంలో ఓ ప్రయాణీకుడిని అనుమానించి తనిఖి చేయగా బంగారం బిస్కట్లు బయటపడ్డాయి. బయటకు వస్తున్న అతడిపై అనుమానం వచ్చిన ఎయిర్ పోర్ట్ సిబ్బంది.. అతడి లగేజీ చెక్ చేశారు.. ఎమి దొరకలేదు.. మళ్లీ అనుమానంతో మరో సారి గట్టిగానే తనిఖీలు చేపట్టారు.. దీంతో అసలు విషయం బయటపడింది. ఇస్త్రీ పెట్టెలో లక్షల విలువైన బంగారాన్ని చూసిన ఎయిర్ పోర్ట్ అధికారులు నోరు వెళ్లబెట్టారు. ఇస్త్రీ పెట్టెలో ఏకంగా రూ.1.55 కోట్ల విలువైన బంగారం దాచడంతో ..అక్కడున్న వాళ్లంతా అవాక్కయ్యారు. ఈ ఘటన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో జరిగింది. వైఎస్ఆర్ కడప జిల్లా పొద్దుటూర్‌కు చెందిన ఓ వ్యాపారి ఇటీవల షార్జాకు వెళ్లాడని అధికారులు వెల్లడించారు. అయితే అతడు షార్జా నుంచి 1200 గ్రాముల బరువున్న 11 బంగారం బిస్కెట్లను తీసుకొచ్చాడు. ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారుల చెకింగ్స్ నుంచి తప్పించుకోగలిగాడు. అయినప్పటికి గ్రీన్ ఛానల్ నుంచి బయటకు వెళ్లిపోతున్న టైంలో తమకు అడ్డంగా దొరికిపోయాడని అధికారులు చెప్పుకొచ్చారు. దొరికిన బంగారాన్ని స్వాధీనం చేసుకుని.. నిందితుడితో పాటు.. మరో వ్యక్తిని డీఆర్ఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ బంగారం ఏపీలోని ప్రొద్దుటూరుకు చెందిన మరో వ్యక్తి కోసం తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేశామని తెలిపారు.
---------

# భక్తజనసంద్రమైన భీమేశ్వరాలయం

- భక్తుల రాకతో కిక్కిరిసిన క్యూలైన్లు
- కార్తీక చివరి సోమవారం కావడంతో పోటెత్తిన భక్తులు
- వీఐపీల సేవలో అధికారులు.. భక్తులకు ఇక్కట్లు
- దర్శనానికి మూడు గంటల సమయం
- పట్టణ పోలీసుల బందోబస్తు
- ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఆలయ అధికారులు





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వరాలయం భక్తజన సంద్రంగా మారిపోయింది. కార్తీక చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. భక్తుల రాకతో ధర్మదర్శనం, స్పెషల్ దర్శనం, కోడెల క్యూ లైన్లు, ప్రసాదాల కౌంటర్లు, నిండిపోయాయి. దాదాపు కిలోమీటర్ మేర భక్తులు క్యూ లైన్ లో నిల్చోని కోడె మొక్కులు చెల్లించుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారి రుద్రాభిషేకం, కళ్యాణం, కుంకుమ పూజ, సత్యనారాయణ వ్రతం తదితర పూజల్లో పాల్గొని స్వామివారి సేవలో తరించారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ అధికారులు వీఐపీల సేవలో తరించారు. దీంతో భక్తులకు ఇక్కట్లు తప్పలేదు. ఆలయ అధికారుల తీరుపై భక్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భీమేశ్వరాలయంలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి, గండాదీపం లో నూనె పోసి గండాలు పోవాలని వేడుకున్నారు. భక్తుల రాకతో క్యూలైన్లు కిక్కిరిసిపోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పార్కింగ్ స్థలంలో వాహనాలకు ఇబ్బందులు లేకుండా, క్యూలైన్ల వద్ద భక్తుల తాకిడి ఉండకుండా త్వర త్వరగా క్యూలైన్లు నడిచే విధంగా ఆలయ అధికారులతో కలిసి చర్యలు చేపట్టారు. పట్టణంలోకి కార్లు, ఆటోలు రాకుండా బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు.

**ముఖ్య బుకింగ్ కౌంటర్ ధ్వంసం**

శ్రీ భీమేశ్వరాలయంలో కళ్యాణం చేయించుకునే భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ముఖ్య బుకింగ్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కళ్యాణం టికెట్లు ఆలయ అధికారులు సోమవారం 79 జారీ చేయడంతో, మిగతా వారికి సరిపడా టికెట్లు అందకపోవడంతో, అసహనానికి గురైన భక్తులు ముఖ్య బుకింగ్ కౌంటర్ అద్దాలను కిటికీలను ధ్వంసం చేశారు. కళ్యాణ వేదిక వద్ద సీటింగ్ కెపాసిటీ తక్కువగా ఉందని, లిమిటెడ్ టికెట్స్ జారీ చేయడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు.

**లడ్డు కౌంటర్ వద్ద గందరగోళం**

భీమేశ్వరాలయంలో దర్శనం చేసుకున్న భక్తులు ఆలయం ముందు గల లడ్డు కౌంటర్ నందు స్వామి వారి పులిహోర, లడ్డు ప్రసాదం తీసుకునే క్రమంలో గందరగోళం నెలకొంది. ఆలయంలో దర్శనం చేసుకున్న భక్తుల ఎగ్జిట్ ద్వారం లడ్డు కౌంటర్ ముందు ఏర్పాటు చేయడంతో భక్తులు లడ్డు కౌంటర్లోకి వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ నేపథ్యంలో భీమేశ్వరాలయం వద్ద సరిపడా ఏర్పాట్లు చేయడంలో ఆలయ అధికారులు విఫలమయ్యారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఈనెల 19న నిర్వహించే బీసీ సదస్సును విజయవంతం చేయాలి




**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 17**
ఈనెల 19 బుధవారం ఇందిరా నగర్ లో గల దినేష్ కన్వెన్షన్ హాల్ లో జరగనున్న బీసీల హక్కులు బీసీలకే దక్కాలి, బీసీ రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే నినాదంతో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జరిగే బిసి సదస్సును హుజురాబాద్ నియోజకవర్గం లోని రాజకీయ పార్టీల కతీతంగా, అన్ని వర్గాల బీసీ లందరూ హాజరై విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని విస్ డం జూనియర్ కళాశాల ఆవరణంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనగరపు తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శనిగరపు తిరుపతయ్య, కేడీసీసీ బ్యాంక్ జిల్లా ఉపాధ్యక్షులు పింగిలి రమేష్, సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులు పొనగంటి సంపత్, మాజీ సర్పంచ్ లు పొన్నగంటి మల్లయ్య, సురేంద్ర రాజు, కార్మిక సంఘ నాయకులు గుంటి సామ్రాజ్యం, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని కాని రాజులు మాట్లాడారు. మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై నిర్వహించతలపెట్టిన భారీ సదస్సును మహిళలు ,యువత, విద్యార్థులు, బీసీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, బీసీ రిజర్వేషన్ కోరుకునే వారందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సదస్సుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ,42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు టి చిరంజీవిలు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ మనోహర్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ జీవన్ కుమార్, సామాజిక న్యాయ వేదిక నాయకులు రంగు రాజేశం హాజరు కానున్నారని వారు తెలిపారు. బీసీ వర్గాలకు చెందిన అన్ని కులాల్లోని విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు కలిసి తమ న్యాయమైన హక్కుల గురించి అధికారంలో ఉన్న, ఎప్పటికైనా అధికారంలోకి రాగల అన్ని పార్టీలను 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే విధంగా డిమాండ్ చేయాలన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి స్థానిక సంస్థల చట్టసభలలో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లకు, కోర్టులు అడ్డురాని విధంగా ,రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర సంస్థల్లోనూ ఆ మేరకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీలలో ఏ,బి,సి,డి ,ఈ వర్గీకరణ విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాదు రాజకీయ రంగంలో కూడా ఉండాలన్నారు. అన్ని స్థానాలలో, అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యము ఉండాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, టి పి టి ఎల్ ఎ నాయకులు రెహమాన్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కసరత్తు..

- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా
- ప్రమాద స్థలాల గుర్తింపు.. ప్రమాదాల నివారణ చర్యలకు దిశా నిర్దేశం..
- బ్లాక్ స్పాట్ ను సందర్శించిన రామగుండం పోలీస్ కమీషనర్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 17:**
రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఏర్పాటుచేసిన అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా సీపీ పేర్కొన్నారు. రాజీవ్ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాల వలన ప్రజల ప్రాణల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకు చర్యలకు డిజిపి చేపట్టిన అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్ఆర్కె సంస్థ అధికారులతో కలిసి గోదావరిఖని బి - గెస్ట్ హౌస్ మూల మలుపు వద్ద, ఇందారం క్రాస్ రోడ్ వద్ద బ్లాక్ స్పాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మూలమలుపు వద్ద ఏర్పాటు చేస్తున్నా ఐలాండ్ ల ఏర్పాటు డిజైన్, గతంలో ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, ప్రమాదాల నివారణ చర్యలు, రేడియం బ్లింకర్స్, స్టడ్స్, సిసి కెమెరాల ఏర్పాటు ప్రమాద స్థలాల గుర్తింపు, తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. రోడ్డు సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేసి ప్రమాదాలపై క్షేత్ర స్థాయిలో బ్లాక్ స్పాట్ లను సందర్శించి, కారణాలపై సమీక్షా జరిపి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని, కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తు పెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి, ప్రమాదరహిత రామగుండం కమీషనరేట్ గా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని సీపీ స్పష్టం చేశారు.అరైవ్ అలైవ్ ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, రోడ్ సేఫ్టీ టీమ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖని విద్యార్థినికి బంగారు పతకం

- ఏఐ లో ప్రతిభ కనబరచిన సింగరేణి కార్మికుడి తనయ



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 17:**
హుజురాబాద్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని కైలాస మోనా జెఎన్టీయు అఫిలియేటెడ్ కాలేజీలన్నింటిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి బీ.టెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్) విభాగంలో బంగారు పతకం సాధించింది. సింగరేణి ఆర్‌జి-3 ఏరియా ఓసీపీ-2 లో డ్రైవరుగా విధులు నిర్వహిస్తున్న కైలాస లక్ష్మీకాంతరావు-సంధ్యారాణి దంపతులు గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ ఏరియాలో నివసిస్తున్నారు. వారి ద్వితీయ కుమార్తె మోనా చిన్ననాటి నుంచే చురుకుదనంతో చదువులో ముందంజలో ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. నాలుగో తరగతిలోనే ప్రతిభ కనబర్చిన మోనాను స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించి, తల్లిదండ్రులుగా తమను సన్మానించిన విషయాన్ని వారు గుర్తుచేసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ కోర్సులో ప్రవేశం పొందినప్పటి నుంచే మోనా పట్టుదలతో పాఠ్యాంశాన్ని ఆకళింపు చేసుకుందని, కళాశాల అధ్యాపకుల సూచనలతో పాటు స్వయంగా గూగుల్ ద్వారా విషయ పరిజ్ఞానాన్ని మరింత విస్తరించుకుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం అందించిన సహకారం, ప్రత్యేక శ్రద్ధ మోనా విజయానికి ప్రధాన కారణమని అన్నారు. ఈ సందర్భంగా మోనా మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ హెడ్, అధ్యాపకులు అందించిన ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానంది. తల్లిదండ్రులు, అక్కయ్య, మేనమామలు, సహాధ్యాయులు అందరి సహకారం తనకు బలాన్నిచ్చిందని తెలిపింది. కాగా కిట్స్ కళాశాల యాజమాన్యం మోనాను అభినందించింది. త్వరలో జరగనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మోనాకు బంగారు పతకాన్ని ప్రదానం చేయనున్నట్లు తెలిపింది.

# అన్ని రంగాల్లో వేములవాడ అభివృద్దే లక్ష్యంగా ఆది శ్రీనివాస్ కృషి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంతో పాటు దేవాలయ అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషి చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో ప్రభుత్వం చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 13 లక్షల రూ,, నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టామని, వేములవాడను వెన్నెల వాడగా తీర్చిదిద్దడం జరుగుతుందని,అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులకు ప్రభుత్వ విప్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య నాయకులు తోట రాజు, వనపర్తి శంకర్, ఫిరోజ్, రాజు తదితరులు ఉన్నారు.

# సౌదీ అరేబియా బస్సు ప్రమాదంపై మంత్రి దిగ్భ్రాంతి

- ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
సౌదీ అరేబియాలో జరిగిన భయంకరమైన బస్సు ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదార్ రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఉమ్రా యాత్రికులు, ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన పలువురు మరణించినట్లు తెలిసింది.
ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదకర సంఘటన మొత్తం రాష్ట్రానికే భారీ వేదనను కలిగించిందని ఆయన పేర్కొన్నారు. సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ సంబంధిత అధికారులతో తెలంగాణ ప్రభుత్వం నిరంతరం సంబంధాలు పెట్టుకుని, మరణించినవారి గుర్తింపు, వారి మృతదేహాల రవాణాకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.
మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ఈ కష్టకాలంలో ధైర్యం లభించాలని మంత్రి ప్రార్థించారు.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యునిగా నాగరాజు గౌడ్ ఎన్నిక




**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ భవనం లో ఆదివారం జరిగిన కల్లుగీత కార్మిక సంఘం మూడో మహాసభలలో రాష్ట్ర నాయకుల సమక్షంలో మునిపల్లి గ్రామానికి చెందిన సిరిపురం నాగరాజు గౌడ్ మూడవసారి జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీలో చోటు కల్పించినందుకు జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. నేను ఈ జిల్లాలోని గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడుతానని , నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. అలాగే ఈనెల 29వ తేదీన సూర్యాపేటలో జరగబోయే రాష్ట్ర మహాసభలను జిల్లాలోని గౌడ సోదరులు కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి



- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం నవంబర్ 18 2025

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మణిపూర్ సబ్-కలెక్టర్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి వారిని మణిపూర్ సబ్ కలెక్టర్ విద్యామారి శ్రీధర్ దంపతులు సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు రాజేందర్, శ్రీకాంతాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సింహచారి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో వరి సాగు పై ఫీల్డ్ మేళా




**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 17**

జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జీ వారి ఆర్థిక సహకారం తో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో భాగంగా ... ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి పంట పై ఫీల్డ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ గారు, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ , బి ఆర్ సి ఇంచార్జ్ మురళీధర్ పాల్గొని ప్రాజెక్ట్ అవశ్యకత, వివిధ పంటలలో పాటించాల్సిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గూర్చి వివరిస్తూ, ఇదివరకు ప్రకృతి వ్యవసాయం చేసిన రైతుల అనుభవాలను మిగతా రైతులకు తెలియ చేయడం జరిగింది. అదేవిధంగా వడిజే రాజేశ్వర్ రావు ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి క్షేత్రంను సందర్శించడం జరిగింది.
సుమారుగా 60 మంది రైతులు మరియు ఇందులో భాగంగా ఫీల్డ్ కోఆర్డినేటర్స్ ఎడ్ల రమేష్, అభిషేక్, శ్రీనివాస్, ఉదయ్, రమాదేవి, రాము, శ్రీనివాస్, పాల్గొనడం జరిగింది.

## బండి సంజయ్ పాదయాత్రను విజయవంతం చేయాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎనిమిది కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా మంగళవారం సిరిసిల్లకు విచ్చేయడం జరుగుతుందని ఇట్టి పాదయాత్రలో బిజెపి శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ అన్నారు. సోమవారం బండి సంజయ్ కుమార్ చేపట్టబోయే పాదయాత్ర పై పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో బిజెపి ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతిని పురస్కరించుకొని బండి సంజయ్ కుమార్ ఎనిమిది కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టడం జరిగిందని, ఇట్టి పాదయాత్రను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, అదేవిధంగా హుజురాబాద్ పట్టణంలో రాష్ట్ర బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బూత్ సాయి సమ్మేళనంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జ్ లు వెంకటేశ్వరరావు, లింగంపల్లి శంకర్, మార్త సత్తయ్య బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## నేత్రదాత వజ్ర కృష్ణమూర్తి సంస్మరణ సభ

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 17**





తేదీ 17-11-2025 సోమవారం రోజున జమ్మికుంట పట్టణం దుర్గా కాలనీ నివాసి అయినకీర్తిశేషులు వజ్ర కృష్ణమూర్తి .7ు11ు2025 రోజు గుండెపోటుతో మరణించగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ వారు తేదీ 17-11-2025 సోమవారం రోజున సంస్కరణ సభ నిర్వహించి అతనికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి కుటుంబ సభ్యులందరికీ అభినందనలు తెలియ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా లిఅధ్యక్షులు యం.నరహరి లి నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుగర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్, చందనాల ఉపేందర్, చిదురాల శ్రీనివాస్ పాల్గొనినారు.

## బసవ పున్నయ్య పై చర్యలు తీసుకోవాలి

**- సిపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పొలిట్ బ్యూరో సభ్యులు తమ్మి నేని వీర భద్రం లను కలిసిన**
**- హడహాక్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ బండి విజయ్ కుమార్**



**తెలుగు వెలుగు ప్రతినిధి మహబూబ్ నగర్ నవంబర్ 17**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పొలిట్ బ్యూరో నాయకుడు తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు కిల్లె గోపాల్, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు లను (తెలంగాణ వర్కిం గ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ) రాష్ట్ర హడహాక్ కమిటీ కో కన్వినర్ డా. బండి విజయ్ కుమార్, ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొలకల పల్లి గోపాల్ మహారాజ్, జిల్లా కమిటీ నాయకులు విష్ణు లు కలిశారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లాలో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి కు హాజరైయ్యారు. ఇటీవల రాష్ట్ర ఫెడరేషన్ లో జరిగిన విషయాల పరిణామాలపై సిపిఎం నాయకులకు పూర్తిగా బండి విజయ్ కుమార్ విరించారు. బసవ పున్నయ్య వల్ల అనేక విచ్చిన్న పరిస్థితులు నెలకొన్నాయని వివరించి ఆయనపై తగిన విదంగా విచారణ జరపాలని కోరారు. స్వంత నియంత్రుత్వ పోకడలు, పెడదోరణలు, చెలామని పెరిగిపోయిందని వివరించారు. తక్షణమే బసవ పున్నయ్య వ్యవహార శైలిని అనేకసార్లు మార్చుకోవాలని తెలిపిన మారలేదని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. నన్నెవరూ ఏమి చేయలేరు నేనే బాస్ అనే పోకడ పెరిగిందని తను స్వార్థం పెరిగి అనేక అక్రమాలు సంఘంలో జరిగాయాని గుర్తు చేసి వివరించారు పార్టీ రాష్ట్ర స్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు మాట్లాడతూ ఇలాంటి పరిణామాలను కచ్చితంగా పార్టీ లో చర్చించి తగిన విదంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. సిపిఎం నాయకులను కలిసిన వారిలో పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు

## ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 17:**

లైన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ మార్కండేయ కాలనీలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం ఏర్పాటు చేసి 120 మంది కంటి పరీక్షలు నిర్వహించగా 42 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించారు. మిగతా వారిని బిపి షుగర్ ఇతరత్రా వ్యాధుల కారణాలవల్ల వారిని పంపించలేకపోయాము, వారిని తర్వాత క్యాంపులో పంపించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమం పూర్తిగా ఉచితం అని, భోజన వసతి, రవాణా, కంటి ఆపరేషన్ అద్దాలు పూర్తిగా ఉచితం అని, ఈ కార్యక్రమం గత సంవత్సరం నుండి 12 క్యాంపులు నిర్వహించి 600 మందికి పైగాకంటి ఆపరేషన్లు చేయించారు. ఇదే ఆపరేషన్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేయించుకుంటే 15 వేల వరకు ఉంటుందని, నిరుపేదలు ఎవరైనా ఉంటే ఇలాంటి కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించి వలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుచున్నాము ఇట్టి ఉచిత కంట్రీ శిబిరం ప్రతినెల రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోవివిధ కాలనీలో నిర్వహించారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్, సెక్రెటరీ కొల్లూరి విజేందర్, కోశాధికారి కొలిపాక సతీష్, రీజనల్ చైర్మన్ కజాంపురం రాజేందర్, జోన్ చైర్మన్ నార్ల ప్రసాద్, పోలంపల్లి గంగరాజు, శేగంటి నరేష్, సీనియర్ లైన్ మెంబర్ జయప్రకాశ్ చౌడ, గుంత వినోద్ %వవవ% విజన్ కోఆర్డినేటర కోదాటి ప్రవీణ్, గోపాలరావు, లైన్స్ క్లబ్ ఆఫ్ వాసవి అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్, స్ఫూర్తి సభ్యులు పోలంపల్లి గంగరాజు, రెడ్డి రవీందర్ రెడ్డి, చింతల సతీష్ జ్యోతిరామ్ పాటిల్ నల్లమాసు మల్లికార్జున్, జనార్దన్ గౌడ్, కన్నూరి కృష్ణమూర్తి, మల్లికార్జున్, కజాంపురం విద్యాసాగర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా ఎస్పీ డి. వి . శ్రీనివాసరావు ఐపీఎస్**




**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 17**

మెదక్ జిల్లా పరిధిలో శీతాకాలం తీవ్రత, ఉదయం రాత్రి వేళల్లో పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదలు జరిగే ప్రమాదం ఉంది. ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండా అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలియజేస్తూ.ద్విచక్ర వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్త వివరాలను తెలియజేస్తూ
స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.
. హై-బీమ్ వాడకండి, లో-బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి.
వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలి.
సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త పడాలి ు రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యో ప్రమాదం ఉంది.టర్నింగ్ అయ్యో ముందు ఇండికేటర్ ఇవ్వాలి.
. రాత్రి/తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ సమయాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువ.
. గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుంది.ఫోర్ వీలర్ డ్రైవర్ల కు జాగ్రత్త వివరాలను తెలుపుతూ వివరాలను తెలుపుతూఫాగ్ ల్యాంప్స్ లేదా లో-బీమ్ లైట్లు మాత్రమే వాడాలి.వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి.ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3%-%4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి.
డిఫాగర్ ఉపయోగించాలి / విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి.
హాజర్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి.పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లోఓవర్‌టేక్చేయవద్దు.
లైన్ మార్కింగ్‌లు, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి. వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి. సడన్ బ్రేకులు లేదామలుపులువద్దవేగాన్నినివారించాలిసాధారణ సూచనలు ఇస్తూముందుగానే ప్రయాణం ప్రారంభించండిబీతొందరపడొద్దు.హెడ్లైట్లు శుభ్రంగా ఉంచండి.
రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి.విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే, సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి.ప్రజల భద్రతే మా లక్ష్యం.శీతాకాలంలో రోడ్లపై వాహనదారులు జాగ్రత్తలు పాటించిసురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## బసవ పున్నయ్య పై చర్యలు తీసుకోవాలి

**- సిపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పొలిట్ బ్యూరో సభ్యులు తమ్మినేని వీర భద్రంలను కలిసిన హడహాక్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ బండి విజయ్ కుమార్**



**తెలుగు వెలుగుదమహబూబ్ నగర్**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పొలిట్ బ్యూరో నాయకుడు తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు కిల్లె గోపాల్, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు లను (తెలంగాణ వర్కిం గ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ) రాష్ట్ర హడహాక్ కమిటీ కో కన్వినర్ డా. బండి విజయ్ కుమార్, ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొలకల పల్లి గోపాల్ మహారాజ్, జిల్లా కమిటీ నాయకులు విష్ణు లు కలిశారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లాలో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి కు హాజరైయ్యారు. ఇటీవల రాష్ట్ర ఫెడరేషన్ లో జరిగిన విషయాల పరిణామాలపై సిపిఎం నాయకులకు పూర్తిగా బండి విజయ్ కుమార్ విరించారు. బసవ పున్నయ్య వల్ల అనేక విచ్చిన్న పరిస్థితులు నెలకొన్నాయని వివరించి ఆయనపై తగిన విదంగా విచారణ జరపాలని కోరారు. స్వంత నియంత్రుత్వ పోకడలు, పెడదోరణలు, చెలామని పెరిగిపోయిందని వివరించారు. తక్షణమే బసవ పున్నయ్య వ్యవహార శైలిని అనేకసార్లు మార్చుకోవాలని తెలిపిన మారలేదని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. నన్నెవరూ ఏమి చేయలేరు నేనే బాస్ అనే పోకడ పెరిగిందని తను స్వార్థం పెరిగి అనేక అక్రమాలు సంఘంలో జరిగాయాని గుర్తు చేసి వివరించారు పార్టీ రాష్ట్ర స్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు మాట్లాడతూ ఇలాంటి పరిణామాలను కచ్చితంగా పార్టీ లో చర్చించి తగిన విదంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. సిపిఎం నాయకులను కలిసిన వారిలో పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు

## దేశంలో మహిళలపై, విద్యార్థినిలపై అత్యాచారాలు పెరిగిపోయాయి

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ**




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

దేశంలో మహిళలపై, విద్యార్థినిలపై, చిన్నపిల్లలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, వారికి రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయిని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన అధ్యక్షతన గర్ల్స్ కన్వెన్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయీకరణ చేయడం సరైంది కాదన్నారు. అనంతరం 20 మందితో కన్వీనింగ్ కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యుడు కదారి శివ, నాయకులు దీక్షిత, యామిని,సన,హీనా ఫ్రెడ్రోస్, నీరజ,లావణ్య,శివాని తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
మంగళవారం నవంబర్ 18 2025

# బీజేపీ కార్యకర్తల్లారా ఒక్క ఎన్నిక ఓడిపోగానే కుంగిపోవద్దు,భవిష్యత్తు మనదే.

- ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజం
- నా వ్యక్తిగత అభిప్రాయం.. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్ తో అధికారంలోకి రాలేము. కులం మతం పునాదిమీద రాజకీయాలు శాశ్వతంగా నడవవు.
- ఈటల రాజేందర్, ఎంపీ.



**తెలుగు వెలుగు ప్రతినిధి మల్కాజ్గిరి నవంబర్ 17**
గెలిచిన ఓడినా.. అధికారం ఉన్న లేకపోయినా దశాబ్దాలుగా కాషాయ జండా పట్టుకుని ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ. వేలాది మంది బీజేపీ కారకర్తలు, వందలమంది నాయకుల భవిష్యత్తు కోసం మాట్లాడుతున్న.. సీఎం మంత్రులు కొంతమంది అవగాహన లేని నాయకులు మాట్లాడుతున్న మాటలు వింటున్నా.. ఒకటి అర్థం చేసుకోవాలి..నారాయణఖేడ్, పాలేరు లో, హుజూర్నగర్ లో, నాగార్జున సాగర్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అన్నిటిలో అధికార పార్టీ గెలిచింది. కేసీఆర్ అహంకారం అణచడానికి దుబ్బాకలో బీజేపీని గెలిపించారు. అన్యాయానికి న్యాయానికి.. ఆత్మగౌరవానికి అహంకారానికి.. ధర్మానికి అధర్మానికి జరిగిన హుజురాబాద్ ఎన్నికల్లో ధర్మం గెలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఆ ఎన్నిక కోసం ఎదురుచూశారు.

స్వయంగా కెసిఆర్ వచ్చి దళిత బంధు ప్రకటించినా గెలవలేక పోయారు. తెలంగాణ వచ్చిన తరువాత 9 ఉప ఎన్నికలు జరిగితే 7 సార్లు అధికార పార్టీనే గెలిచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ నే గెలిచింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ అనేక ప్రలోభాలు పెట్టీ మరీ గెలిచారు. కెసిఆర్ ఎన్ని చేశారో వీరు కూడా అవే చేశారు.

కాంగ్రెస్ కి హుజురాబాద్ లో వచ్చిన ఓట్లు 3016, దుబ్బాకలో , మునుగోడు డిపాజిట్ కోల్పోయింది. మరి డిపాజిటు కోల్పోయిన పార్టీ మొన్న ఎలా అధికారంలోకి వచ్చింది. ఒక్క బై ఎలక్షన్ ఓడిపోగానే బీజేపీ పని అయిపోతుందా ? రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారు ఎవరూ అలా మాట్లాడరు. బీహార్ ఎన్నికలు ఒక ప్రభంజనం. ఒళ్ళు వంచి పని చేస్తే విజయం మనదే కార్యకర్తలు నాయకులు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు చూసి బాధపడకండి. భవిష్యత్తు మనదే.

**జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం అందరం బాధ్యత తీసుకుంటున్నాం.**

ప్రజలకు సేవ చేయడం వల్లనే దేశ వ్యాప్తంగా బీజేపీకి ప్రజలు ఓట్లు వేస్తున్నారు.
గెలిస్తే బీజేపీ వాళ్ళు ఈవీఎం లను ఏదో చేశారని అంటున్నారు..
మరి జూబ్లీహిల్స్ లో ఇవిఎం మేనేజ్ చేశారా ? దొంగఓట్లు నమోదు చేయించారా?
తెలంగాణలో, కర్ణాటకలో కూడా మీరే గెలిచారు మరి అక్కడ కూడా అలానే చేశారా ?
మీరు గెలిస్తే ఒక న్యాయం.. మేము గెలిస్తే ఓట్ చోరీ అని అంటారా ?
ఏం చేస్తావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి. ఇలాంటి ఆరోపణలు కాదు.
బరిగీసి కొట్లాడే తత్వం లేనప్పుడు పార్టీ ముందుకు పోయే అవకాశం లేదు.

అధికార పార్టీ హంగుల వల్ల ఉపఎన్నికల్లో గెలుస్తుంది.
బి ఆర్ ఎస్ సమయంలో ధర్మం అధర్మం ఎన్నిక జరిగినప్పుడు నేను, అహంకారానికి మధ్య ఎన్నిక జరిగినప్పుడు రఘునందన్ గెలిచారు.
పార్టీ అంటే నాయకులు అందరూ బాధ్యత తీసుకుంటారు.
కిషన్ రెడ్డి నో ఇంకొకరిను బాధ్యులు చెయ్యలేం.
జూబ్లీహిల్స్ లో ఏమ్మెల్యే చనిపోయిన వెంటనే బీజేపీ తిరిగి ఉంటే ఫలితం వేరుగా ఉండేది.
ఒకాయన అధికారం పోతుంది అని ఇంకొకరు సానుభూతితో పోటీ పడ్డారు.
నా వ్యక్తిగత అభిప్రాయం.. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్ తో అధికారంలోకి రాలేము.
బీహార్ లో మాకు ఇన్ని సీట్లు వచ్చాయి అంటే అందరి మద్దతు ఉంది.
ట్రిపుల్ తలాక్ లాంటివి పని చేసాయి.
మా సర్ సంగ్ చాలక్ ఒక గొప్ప మాట చెప్పారు.. ఒక జాతిని విస్మరించి దేశాన్ని నిర్మాణం చేయలేమని చెప్పారు.
మోడీ ప్రధాని కాగానే ఒక మెసేజ్ ఇచ్చారు.
సబ్ కా సాత్
సబ్ కా విశ్వాస్
సబ్ కా వికాస్
సబ్ కా ప్రయాస్ అనే గొప్ప నినాదం ఇచ్చారు.
ఇది మా బీజేపీ విధానం.
ప్రజలకు ఇప్పటి వరకు ఏం చేసావు, ఇక ముందు ఏం చేస్తావు అని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలి.
కులం మతం పునాదిమీద రాజకీయాలు శాశ్వతంగా నడవవు అనేది నా వ్యక్తిగత అభిప్రాయం.
మాది ప్రజాస్వామిక పార్టీ అందుకే గుజరాత్ లో ఇన్నేళ్లుగా పాలన నడుస్తుంది.
అభివృద్ధితో పాటు భారత ఆత్మగౌరవం నిలబెట్టడం వల్లనే బీజేపీకి ప్రజలు పట్టం కడుతున్నారు.
మోడీగారి నాయకత్వంలో దేశం అగ్రభాగాన నిలబడింది.
యాభై శాతం కంటే ఎక్కువ ముస్లిం జనాభా ఉన్న నియోజకవర్గంలో 25 ఏళ్ల మైథిలీ ఠాగూర్ విజయం సాధించింది అంటే అర్థం చేసుకోండి.
అభివృద్ధి సంక్షేమం అందరికీ అందుతుంది తప్ప ఒక వర్గానికి కాదు.ఎంపీ ఈటల రాజేందర్

## వరల్డ్ ఎపిలెప్సి డే సందర్భంగా అమృత న్యూరో హాస్పిటల్, జమ్మికుంట

- డాక్టర్ కందికొండ రాజేందర్ (డీఏమ్ నీవ్రులోజిస్ట్)



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 17**
మూర్ఛ వ్యాధి (ఎపిలేప్స్) అన్ని వయసుల వారికీ రావొచ్చు. ఈ వ్యాధికి పలు రకాల కారణాలు ఉండవచ్చు. చిన్నపిల్లల్లో అధిక జ్వరం, మెదడులో నిర్మాణ సంబంధిత సమస్యలు లేదా జన్యుపరమైన కారణాలు వల్ల ఫిట్స్ రావచ్చు. పెద్దవారిలో షుగర్ తక్కువ అవ్వడం, అధికంగా మద్యం సేవించడం, ప్రమాదాలలో మెదడు గాయాలు వంటి సమస్యలు సీజర్స్‌కు దారితీస్తాయి.మూర్ఛ వ్యాధి గురించి సమాజంలో ఇంకా చాలా అపోహలు ఉన్నాయి ం "ఒక్కసారి వస్తే తగ్గదు", "మందులు పనిచేయవు", "సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువ" వంటి అభిప్రాయాలు నిజం కావు. ఇవన్నీ కేవలం అపోహలు మాత్రమే.నేటి ఆధునిక వైద్యశాస్త్రంలో మూర్ఛ వ్యాధికి చాలా సమర్థవంతమైన మందులు లభ్యమవుతున్నాయి. వీటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా అతి తక్కువ. డాక్టర్‌ను సంప్రదించి కారణాన్ని నిర్ధారించుకొని సరైన చికిత్సను ప్రారంభిస్తే, చాలా మంది రోగులు పూర్తిగా నియంత్రణలో సాధారణ జీవితం గడుపుతున్నారు.ప్రత్యేకంగా పెళ్లి వయసులో ఉన్న యువతులు ఈ వ్యాధి కారణంగా సమాజంలో అనవసర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. కానీ సరైన వైద్యచికిత్స తీసుకుంటే, వీరు కూడా అందరి లాగానే ఆరోగ్యంగా, సంతోషంగా జీవించవచ్చు. పెళ్లి, గర్భధారణ, కుటుంబ జీవితయి అన్నీ డాక్టర్ సూచించిన చికిత్సతో సులభంగానే కొనసాగించవచ్చు.కాబట్టి మూర్ఛ వ్యాధి పై ఉన్న అపోహలను వదిలేసి, న్యూరాలజిస్ట్‌ను సంప్రదించడం అత్యంత ముఖ్యం. అన్ని వయసులవారు సరైన మందులు, నియమాలు పాటిస్తూ ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చు.
**- డాక్టర్ కందికొండ రాజేందర్**
డీఏమ్ నీవ్రులోజిస్ట్, అమృత న్యూరో హాస్పిటల్, జమ్మికుంట

## రాష్ట్రస్థాయి చదరంగ పోటీల్లో పతకాలు.



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 17**
రాష్ట్రస్థాయి చదరంగ పోటీల్లో జిల్లా కేంద్రంలోని జీనియస్ చెస్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చారి 2 పతకాలను సాధించారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన చదరంగ పోటీల్లో అండర్ 8 విభాగంలో అకాడమీ క్రీడాకారుడు దేవేందర్ పాల్ సింగ్ ద్వితీయ స్థానం సాధించి రజక పతకం అందుకోగా, తన్వి తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని అందుకుందని జీనియస్ చెస్ ఆకాడమీ చీఫ్ కోచ్ అనూప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందేల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, పలువురు సీనియర్ చదరంగ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## భీమేశ్వరాలయంలో చేపట్టిన అభివృద్ధి పనుల పరిశీలన

**- పలు సూచనలు చేసిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బ్యారికేడ్లు,కల్యాణ కట్టలను ఇతరత్రా ఏర్పాట్లను పరిశీలించి, ఏర్పాట్లపై భక్తుల అభిప్రాయాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ కట్ట నిర్మాణంపై ఆలయ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. తదుపరి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులలో భాగంగా గుడి చెరువు ఆవరణను పరిశీలించి, ఫైల్ ఫౌండేషన్ వేయడానికి అవసరమైన హైడ్రాలిక్ రిగ్ (ఫైలింగ్ రిగ్) చెన్నై నుండి వచ్చిన విషయం తెలుసుకుని, పరిశీలించి సంబంధిత అధికారులను త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్తీక చివరి సోమవారం కావడంతో భీమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ ఈవో రమాదేవి, పట్టణ సిఐ వీరప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ మధు రఘునందన్, ఏఈఓలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, గోవిందుల అశోక్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 17**
మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం కవి సమ్మేళనం నిర్వహించిన. అనంతరం ఉండ్రాల రాజేశం యాదవ్ రాసిన కృష్ణ చరితం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూపుస్తక పఠనంతో ఎన్నో నూతన విషయాలు తెలుసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఎంతో మంది కవులు, రచయితలు జిల్లా సాహిత్యానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ఇందులో కవులు 15 మంది, పాఠకులు దాదాపుగా 120 మంది పాల్గొనడం శు భపరిణామని అన్నారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, యాదగిరి, శంకర్, మురళి, నాని, ఉమా, మమత, గ్రంథాలయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని చేతిపై నుండి బస్సు ఎక్కించిన బస్సు డ్రైవర్ ని వెంటనే సస్పెండ్ చేయాలి

- నుజ్జు నుజ్జు అయిన విద్యార్థిని ఎడమ చెయ్యి
- విద్యార్థిని మేఘనకు మెరుగైన వైద్యం అందించాలి
- ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 17:**
గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న మేఘన అనే విద్యార్థిని చేతి పైనుండి బస్సు ఎక్కించిన కరీంనగర్ డిపో- 2 బస్సు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హెచ్ఈసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న మేఘన అనే విద్యార్థిని కళాశాల అయిపోగానే గోదావరిఖని బస్టాండు నుండి ఎఫ్సిఐ ఇంటికి బయలుదేరు సమయంలో గోదావరిఖని బస్టాండ్ లో బస్సు ఎక్కేటప్పుడు బస్సు డ్రైవర్ దురుసుగా వెనక్కి బస్సు తీయడం వల్ల విద్యార్థిని కింద పడిపోవడం జరిగిందని, విద్యార్థిని చేతిపై నుండే బస్సును ఎక్కించడం వల్ల విద్యార్థిని చెయ్యి నుజ్జునుజ్జు కావడం జరిగిందని ఆయన అన్నారు. దీనికి కారణం బస్సు డ్రైవర్ దురుసుగా నడపడమే కారణమని అక్కడ ఉన్నటువంటి విద్యార్థులు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. కరీంనగర్ డిపో- టుకు చెందిన పల్లె వెలుగు బస్సు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థిని చెయ్యి మెరుగయ్యేంతవరకు బస్సు డ్రైవర్ బాధ్యత వహించాలని, దురుసుగా మాట్లాడుతున్న గోదావరిఖని బస్ డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.బస్సు పాస్ సౌకర్యం ఉన్న విద్యార్థులను బస్సు ఎక్కించుకోకుండా బస్సు డ్రైవర్లు, కండక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు సమయం ఇవ్వాలని, అందరూ బస్సు ఎక్కాకే బస్సును స్టార్ట్ చేయాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండేటి తరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అప్పు ఎలా తీర్చాలో తెలియక ఒక వ్యక్తి ఆత్మహత్య..





**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
కుటుంబ అవసర నిమిత్తం చేసిన అప్పు సమయానికి ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురైన దాదాయిపల్లి శంకరయ్య (37) అనే ఆత్మహత్య చేసుకున్న చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఇలా ఉన్నాయి. ఆదివారం సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం బూత్కూరు గ్రామానికి చెందిన దాదాయిపల్లి శంకరయ్య తన కుటుంబ అవసరాల నిమిత్తం డబ్బు అవసరం ఉండగా తెలిసిన వారి దగ్గర చేతి బాదులుగా డబ్బులను తీసుకున్నాడు. వాటిని ఇస్తానన్నా సమయానికి ఇవ్వలేక పోతున్నానని మనస్థాపానికి గురయ్యాడు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఇంట్లో నుండి వ్యవసాయ పనికి అని వెళ్లి తిరిగి ఇంటికి రాలేకపోయాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై వెతుకుతున్న సమయంలో సోమవారం ఉదయం వారి పత్తి చేనులో వికితజీవిగా పడిపోయి ఉన్నా శంకరయ్యను చూసి ఒక్కసారిగా నివ్వర పోయారు. కొద్దిసేపటికి కోరుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహాయంతో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లుగా నిర్ధారణకు వచ్చారు. మృతుని భార్య దాదాయిపల్లి అమృత ఫిర్యాదు మెరకు కేసు నామోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు వట్టిపల్లి ఎస్ఐ లవకుమార్ తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

- ఇది కేవలం ట్రైలర్ మాత్రమే
- పాక్ మళ్లీ తెగిస్తే ఇక అంతే సంగతులు
- చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది

పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై జరిపిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. గతేడాది చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఒక ట్రైలర్ మాత్రమేనని, పొరుగుదేశం మళ్లీ దారి తప్పితే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన 'చాణక్య రక్షణ సదస్సు'లో ఆయన మాట్లాడుతూ, 88 గంటలపాటు సాగించిన 'ఆపరేషన్ సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. 'భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ తిరిగి దారి తప్పితే ఎలా బాధ్యతగా వ్యవహరించాలో గుణపాఠం నేర్పిస్తాం' అని జనరల్ ద్వివేది అన్నారు. ఎప్పుడు ఆపరేషన్ చేపట్టినా దాని నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని, త్రివిధ దళాల మధ్య సమన్వయం, సరఫరాలు సక్రమంగా అందేలా చూసుకోవడం, ప్రతి దశలోనూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి చాలా కీలకమైనవిగా 'ఆపరేషన్ సిందూర్' నుంచి గ్రహించినట్టు చెప్పారు.

# - కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఓపెన్ స్కూల్ సొసైటీలో కోటి రూఎంలకు పైగా భారీ కుంభకోణం.

**- లిపి సి పి స్టడీ సెంటర్ క్లాసులకు వచ్చిన డబ్బులను కోటి రూఎంల పైగా పందికొక్కుల్లాగా దోచుకున్న కో-ఆర్డినేటర్, అసిస్టెంట్.లి**
**- అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు సస్పెండ్ చేయాలి.**
**- ఉమ్మడి జిల్లా విద్యాధికారులకు పిర్యాదు చేస్తాం.**
**- రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ కి పిర్యాదు సీజీయడం జరుగుతుంది.**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17**

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గతంలో పని చేసిన ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావును అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని, ఉమ్మడి జిల్లాలో స్టడీ సెంటర్ లకు పిసిపి స్టడీ సెంటర్ క్లాసుల నిర్వాహణ కోసం వచ్చిన




డబ్బులపై 2021 నుండి 2025 వరకు కోటి రూ ఎం లకు పైగా అవినీతికి పలుపడ్డ నాగేశ్వర్ రావు పై సమగ్ర విచారణ చేయాలని, ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ 180 ఓపెన్ స్కూళ్ల నుండి ఒక్క అడ్మిషన్కు రూ. 100/- ల నుండి రూ. 200/- ల వరకు తీసుకున్న దానిపై విచారణ చేయాలి, ఓపెన్ స్కూల్లకు బుక్స్ పంపిణి చేయకుండా అమ్ముకున్న దానిపై విటన్నిటిపై సమగ్ర విచారణ చేయాలనీ ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్ కి ప్రజావానిలో పిర్యాదు చేయడం జరిగింది.డి ఈ ఓ కలెక్టర్ : డి ఈ ఓ కు ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అదేశాలు ఇవ్వడం జరిగింది.

అనంతరం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ 2021 నుండి 2025 ఆగస్టు వరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాగా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్గా పనిచేసిన నాగేశ్వరరావు ప్రభుత్వ, ప్రైవేటు ఓపెన్ స్కూల్ల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వాసులు చేసాడని ఆరోపించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 180 ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లు ఉంటే ఇందులో 160 స్టడీ సెంటర్లలో పిసిపి క్లాసులు నిర్వాహించారు. ఈ నిర్వాహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి స్టడీ సెంటర్ కు 30వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్గా పనిచేసిన నాగేశ్వర్ రావు ప్రతి ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ నుండి 30వేల రూపాయలలో 40% (12 వేలు) ఇచ్చి నాగేశ్వరావు 60% (18 వేలు) తీసుకున్నాడని అన్నారు. ప్రతి సంవత్సరం రూ. 21,60,000/- లు స్టడీ సెంటర్ల మీద అవినీతి చేసాడని అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నుండి ఒక్క అడ్మిషనుకు రూ.100/- లు, ప్రైవేటు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ల నుండి ఒక్క అడ్మిషనుకు రూ.200/- లు వసూలు చేసారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న ఏ ఒక్క ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్కి పూర్తి స్థాయిలో బుక్స్ ఇవ్వకుండా అమ్ముకున్నాడని అన్నారు. గతంలో, ఇప్పుడు పనిచేస్తున్న ప్రైవేట్, ప్రభుత్వ ఓపెన్ స్కూల్స్ కో-ఆర్డినేటర్ను పిలిచి ఎంక్వైరీ చేస్తే అనేక విషయాలు నాగేశ్వర్ రావు గురించి అవినీతి అక్రమాలు బయటకు వస్తాయని అన్నారు. దీనిపై ఉమ్మడి జిల్లా విద్యాధికారులకు పిర్యాదు చేస్తాం. రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ కి పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా సంపాదించిన డబ్బులతో జిల్లాలో విస్తృతంగా ప్లాట్లు, ఇండ్లు, భూములు కొన్నారని ఆరోపించారు. ఇతనిపై ఇన్కమ్ టాక్స్, ఏసీబీ అధికారులకు కూడా పిర్యాదు చేస్తామని తెలిపారు. తక్షణమే నాగేశ్వరావు ను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.

# శివనామస్మరణచే మనశ్శాంతి







**- శివున్ని ఆరాధించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది**
**- వేదమూర్తి సామవేదం షణ్ముఖ శర్మ**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

శివనామస్మరణచే మనశ్శాంతి కలుగుతుందని, శివున్ని ఆరాధించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వేదమూర్తి షణ్ముఖ శర్మ అన్నారు. సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆధ్వర్యంలో భీమేశ్వర సదన్ లో కార్తీక మాసం సందర్భంగా శివ కారుణ్యం పురాణ ప్రవచనం వేదమూర్తి షణ్ముఖ శర్మచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని షణ్ముఖ శర్మను స్వామి వారి కండువాతో సన్మానించి, లడ్డు ప్రసాదం అందజేసి ప్రవచనాలను విన్నారు. ఈ సందర్భంగా షణ్ముఖ శర్మ తన ప్రవచనం ద్వారా శివుని కరుణ, అనుగ్రహం గురించి విశదీకరించారు. శివునికి భక్తితో అర్పించే బిల్వపత్రం, నీరు, గంగాజలం, రుద్రాక్ష, పూజ ఎంతో ఫలప్రధమని, శివారాధన ఉద్దేశం కేవలం కోరికల కోసం కాకుండా ఆత్మజ్ఞానం పొందడం శివతత్వాన్ని అనుభవించడం అని శాస్త్రాలు చెబుతున్నాయని, శివున్ని ఆరాధిస్తే మనిషి భయరహితుడిగా, కర్మశుద్ధుడిగా,జ్ఞానమార్గంలో నడిపించే శక్తిగా మారుతాడని అన్నారు. ఈ ప్రవచన కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి, ఆలయ ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరకట్నం వేధింపులు భరించలేక మహిళా ఉరివేసుకొని ఆత్మహత్య

**తెలుగు వెలుగు ప్రతినిధి**
**ఇల్లందకుంట నవంబర్ 17**





ఇల్లందకుంట మండలం లో గల శ్రీరాములపల్లి గ్రామ వాస్తవ్యురాలైన మంత్రి ఉమా కుమార్ 45 సంవత్సరాల, ఓసీసీ: స్వీపర్, తన రెండవ కుమార్తె మల్లెబోయానా మౌనిక 20 సం కులం తెనుగు ,అయితే తేదీ 22-12-2024 రోజున మల్లెబోయిన ప్రశాంత్ s/o సంపత్ ,వయసు 26 సంవత్సరాలు బుధారం ,ఘనపూర్ ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,వివాహం జరిపించినారు వివాహ సమయంలో అడిగిన కట్నం మేరకు 2 గుంటల ఇంటి భూమిని రూ. 8,00,000/-, 2 1/4 తులాల బంగారం వరకట్నం కోసం ఇతర గృహ వస్తువులు ఇచ్చినారు .అయితే భర్త మల్లెబోయినా ప్రశాంత్ ఆమె అత్తమామలు మల్లెబోయిన నరసమ్మ సంపత్ లు మోటార్ సైకిల్ పేరుతో అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధించాడని, భరించలేని వేధింపుల కారణంగా ఉరి వేసుకుని తేదీ 17-11-2025 అనగా అందదా 12:00 గంటల సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య కి పాల్పడినదని మృతురాలి తల్లి మంత్రి ఉమ ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినారు బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇల్లందకుంట పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినారు .

# ఇరుముడి కట్టుకొని శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వామి మాలాధారణ భక్తులు

**- సోమవారం నాడు బస్వాపూర్ శ్రీ శ్రీ శ్రీభ్రమరాంబ రహిత మల్లికార్జున ఆలయంలో**
**- ప్రత్యేక పూజలతో భక్తిశ్రద్ధలతో భక్త జనానికం**
**- అన్నదాన కార్యక్రమానికి నిర్వహించిన అన్నదాతలు**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 17**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ రహిత మల్లికార్జున దేవాలయంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాని నిర్వహించిన అన్నదాతలు కొమిరి శెట్టి కృష్ణమూర్తి గుప్త కొమ్మిరి శెట్టి సురేష్ గుప్తా కొమిరిశెట్టి రమేష్ చందర్ గుప్త లాండరిమల్లేశం బెజగం రాజేష్ గుప్తా గురుస్వామిలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాలాధారణ వేసిన అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అన్నదాతలు మాట్లాడుతూ భగవంతుని రూపకల్పనతో పలు రకాల మాలాధారణలో భాగంగా అయ్యప్ప స్వామి మాలాధారణ ఎంతో పవిత్రమైనదని మాలాధారణ కార్తీక మాసంలోనే అయ్యప్ప మాలను ధరిస్తారని ఎముకలు





కొరికే చలిలో వేకువ జాముననే లేచి చలినీటి స్నానాలతో తెలవారకముందే అయ్యప్ప పూజలను పూర్తిచేసుకుని ఎంతో భక్తిశ్రద్ధలతో 40 యొక్క దినములు నియమనిస్తులతో పూజలను నిర్వహించి అయ్యప్ప స్వామి మాల భక్తులు నిర్వహిస్తారని వారు తెలియజేశారు సోమవారం నాడు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ నిర్వహిస్తారని వారు తెలియజేశారు సోమవారం నాడు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున రహితమల్లికార్జున దేవాలయంలో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తుల కోలాహలంగా నిర్వహించారని పలువురు భక్తులు తెలియజేశారు

# హిందూపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంపై దాడి

**దాడిశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడలో నిరసనలు**

హిందూపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైయస్ఆర్ సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడ బాలజి చెరువు వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ హిందూపురంలో వైఎస్ఆర్సిపి కార్యాలయంపై జరిగిన దాడిని ఖండించారు. ఇలాంటి దాడుల సంస్కృతి రాష్ట్రంలో మంచిది కాదని ప్రభుత్వం వెంటనే దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వంగా గీతా, మాజీ ఎంపీ తోట నరసింహం, వై.యస్.ఆర్ సిపి ప్రత్తిపాడు ఇంచార్జ్ ముద్రగడ గిరి, వై.యస్.ఆర్ సిపి పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు, వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడుగు నాగమణి, కాకినాడ సిటీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి వెంకట లక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, కాకినాడ జిల్ల, సిటీ అనుబంధ పదవుల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా వృద్ధులకు ప్రత్యేక వైద్య శిబిరం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 17**

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో వృద్ధుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో 43 మంది వృద్ధులకు రక్తపోటు,షుగర్ పరీక్షలు నిర్వహించడంతోపాటు వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా వైద్యాధికారి వృద్ధులకు పలు సూచనలు చేశారు శారీరక మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే కొద్దిపాటి వ్యాయామం చేయాలి అంటే నడక,ధ్యానం ఉదయం పూట ఎండలో ఉండడం వంటివి రోజువారి దినచర్యలో భాగంగా చేసుకుంటే కొన్ని అనారోగ్యాల






బారిన పడే అవకాశం తగ్గుతుందని బిపి,షుగర్ మందులు ప్రభుత్వ మందులనే వాడాలని తద్వారా ఆర్థిక భారం నుంచి తప్పించుకోవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ చందన,డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ,ఏఎన్ఎంలు మంజుల, కవిత, రజిత,వాణి,రాధా తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ రోడ్డు ప్రమాదం ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి

**తెలుగు వెలుగు న్యూఢిల్లీ,నవంబర్ 17**

మక్కా యాత్రకు వెళ్లిన పలువురు భారతీయ యాత్రికులు మదీనాలో రోడ్డు ప్రమాదానికి గురై పెద్ద సంఖ్యలో యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'మదీనా రోడ్డు ప్రమాదంలో భారతీయులు మృత్యువాత పడటం బాధాకరం. ఈ ప్రమాదంలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబసభ్యులకు నా ప్రగాఢసానుభూతి. గాయపడ్డ వారు అత్యంత త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. రియాద్‌లో ఇండియన్ ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ సాయం అందిస్తున్నాయి. భారత అధికారులు సౌదీ అధికారులతో ఈ ప్రమాదం గురించి ఎప్పటికప్పుడు చర్చిస్తూ ఉన్నారు' అని అన్నారు. కాగా, సోమవారం తెల్లవారు జామున భారతీయ యాత్రికులు మక్కాలో ప్రార్థనలు ముగించుకుని బస్సులో మదీనా వెళుతూ ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న బస్సు 1.30 గంటల ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. పెద్ద సంఖ్యలో యాత్రికులు సజీవ దహనం అయ్యారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు.

# ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్

**ఆంధ్ర3ప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్**

ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి చిట్టిబాబు, ఎల్కే చిన్నప్ప ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రస్తుతం 765 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే 2500 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి 1998 నుంచి ప్రభుత్వ మునిసిపల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరి మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం లేదని తెలిపారు. అప్పటి నుంచి ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతోనే వైద్యం చేయించుకున్నారు. కరోనా సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు 169 మంది మరణించారని తెలిపారు. వారి ఆరోగ్యం కొరకు కుటుంబ సభ్యులు ఐదు లక్షల నుంచి 25 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ ఫలితం దక్కలేదు వారి కుటుంబ సభ్యులకు ఇంతవరకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. కనుక కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# శివపార్వతి కల్యాణోత్సవం నెల్లూరుకు గర్వకారణం






- వేడుకలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులు
- బీఆర్ నాయుడు సేవలు అమోఘం: వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉత్సవ నిర్వహణ
- నెల్లూరు నగరంలో శివ నామ స్మరణలు ప్రతిధ్వనించాయి
- రాష్ట్రం, నెల్లూరు జిల్లా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష

కార్తీక మాసం విశిష్టతను తెలియజేసేలా, హైందవ సమాజం హర్షించేలా నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. టీవీ5, హైందవధర్మం ఛానెళ్ల సంయుక్త ఆధ్వర్యంలో టీటీడీ ఆలయ పాలక మండలి ఛైర్మెన్ బీఆర్ నాయుడు సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

**వేమిరెడ్డి దంపతుల వ్యాఖ్యలు:**

శివపార్వతీల కల్యాణ మహోత్సవంలో లాంటి ఆధ్యాత్మిక వేడుకకు నెల్లూరు వేదిక కావడం మనకు గర్వకారణమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. టీటీడీ ఛైర్మెన్ హోదాలో కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి భక్తులకు బీఆర్ నాయుడు చేస్తున్న సేవలు అమోఘమని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా కాశీ, కర్ణాటక రాష్ట్రంలోని దావనగెరె పట్టణాలలో నిర్వహించిన ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకకు నెల్లూరు వేదిక కావడం తెలుగువారందరికీ గర్వకారనం అన్నారు. వీఆర్‌సీ మైదానం నుంచి వైభవంగా సాగిన శివ పార్వతుల శోభాయాత్రలో వేలాదిగా భక్తులు భాగస్వాములను అయ్యారని, నెల్లూరు నగరంలో భక్తుల శివ నామ స్మరణలు ప్రతిధ్వనించిందని తెలిపారు. బీఆర్ నాయుడు 2013లో తొలిసారి హైదరాబాదులో శివ పార్వతుల కల్యాణం నిర్వహణకు అంకురార్పణ చేశారని, కార్తీక మాసం వచ్చిందంటే టీవీ5, హిందూధర్మం ఛానళ్ళు నిర్వహించే శివపార్వతుల కళ్యాణం కోసం భక్తులు ఎదురు చూసేంతగా ఈ ధార్మిక కార్యక్రమం ప్రాచుర్యం పొందిందని తెలిపారు.



కనువిందు చేసేలా జరిగిన శివ పార్వతుల కల్యాణం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు, నెల్లూరు జిల్లా అభివృద్ధి చెందాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు.

# నెల్లూరు సమస్యలపై మంత్రి నారాయణ తక్షణ చర్యలు

- సండే మార్కెట్ వద్ద రోడ్డు పనులకు శంకుస్థాపన
- ఆత్మకూరు అండర్ బ్రిడ్జి రోడ్డు నిర్మాణం ప్రారంభం
- కోటి రెండు లక్షలతో తొలి విడత పనులు
- ఇచ్చిన హామీ 44 రోజుల్లో నెరవేర్చే దిశగా
- డిసెంబర్ 31న రోడ్డు ప్రారంభం

నెల్లూరులో ప్రధాన సమస్యలపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో హామీ ఇచ్చిన గంటల వ్యవధిలోనే సమస్యల పరిష్కారానికి మంత్రి కార్యచరణ చేపట్టి, ప్రధాన సమస్యలకు పరిష్కార మార్గం చూపారు.

నెల్లూరు సండే మార్కెట్‌లో వర్షాలు వచ్చినప్పుడు నెలకొంటున్న తీవ్ర ఇబ్బందికి శాశ్వత పరిష్కారం చూపేందుకు సండే మార్కెట్ వద్ద రోడ్డు పనులకు మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద కోటి రెండు లక్షలతో రోడ్డు నిర్మాణానికి



శంకుస్థాపన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభింప తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రి నారాయణకు స్థానిక టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ, ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి రోడ్డు వద్ద నెలకొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. 44 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్ 31వ



తేదీన ఈ రోడ్డును ప్రారంభిస్తామని తెలిపారు. రద్దీ ప్రాంతం కావటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వన్ సైడ్ రోడ్ పనులను తొలి విడతగా చేపట్టామని, మరో కోటి రూపాయలతో డిసెంబర్ 31న రెండో సైడ్ రోడ్ పనులకు శంకుస్థాపన చేస్తానని, ఫిబ్రవరి 15న ఆ రోడ్డును ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు.

సండే మార్కెట్‌లో వర్షాల సమయంలో నెలకొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, ఇచ్చిన మాట ప్రకారం సండే మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాలువలపై ఆక్రమణదారులు సహకరిస్తే, పూడిక తీయించి వర్షపు నీరు సజావుగా వెళ్లే విధంగా చేస్తామన్నారు. తద్వారా సండే మార్కెట్‌లో మరోసారి వర్షపు నీరు నిలిచే అవకాశం ఉండదని మంత్రి నారాయణ స్పష్టం తెలిపారు. నెల్లూరులో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 45వ డివిజన్ అధ్యక్షుడు సుజనా కుమార్, క్లస్టర్ ఇంచార్జి శ్రీకాంత్ రెడ్డి, కో క్లస్టర్ రవి, క్లస్టర్ ఇంచార్జి శ్రీకాంత్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో బోల్తా: ఇద్దరు టీడీపీ కార్యకర్తలు మృతి

- మృతుల కుటుంబాలకు పార్టీ అండ
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి
- ఎమ్మెల్సీ బీద రవిచంద్ర దిగ్భ్రాంతి



సింగపేట (అల్లూరు మండలం) వద్ద జరిగిన దుర్ఘటనపై శాసన మండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం తెలిపారు.

బట్లదిన్నె గ్రామానికి (కావలి రూరల్ మండలం) చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉప్పాల శీనయ్య, బండ్ల ప్రసాద్ లు బొలెరో వాహనం బోల్తా పడటంతో ప్రాణాలు కోల్పోవడం బాధించింది. ఉపాధి పనుల నిమిత్తం బయలుదేరిన శీనయ్య, ప్రసాద్ ల మృతి పట్ల

## ఐబొమ్మ రవి వెనుక డార్క్ వెబ్‌సైట్లు ఉన్నాయి

**ఐబొమ్మ రాకెట్ ఛేదించేందుకు జాతీయ సంస్థల మద్దతు తీసుకుంటాం?**
**50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా దుర్వినియోగం చేసే అవకాశం? ఉంది**
**హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడి**

సినిమా పరిశ్రమకు పైరసీ వల్ల చాలా నష్టం జరిగిందన్నారు హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్. పైరసీ మాస్టర్ మైండ్, ఐబొమ్మ నిర్వాహకుడు రవిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. కొత్త టెక్నాలజీ ఉపయోగించి రవి సినిమాలు అప్‌లోడ్ చేసేవాడు. పైరసీలో సినిమాలు చూసే వాళ్లపై నిఘా పెట్టినట్టు సజ్జనార్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రవి రూ.20 కోట్లు సంపాదించాడని సజ్జనార్ వెల్లడించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ తాజాగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఐబొమ్మపై చాలా రోజులుగా దర్యాప్తు చేస్తున్నాం. పైరసీని అరికట్టడానికి ఎంతో శ్రమించాం. ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశాం. దేశ వ్యాప్తంగా పైరసీ సమస్య ఉంది. నిందితుడు రవి.. కొత్త టెక్నాలజీ ఉపయోగించి సినిమాలు అప్‌లోడ్ చేసేవాడు. రవిని విచారిస్తున్నాం?. నిందితుడికి అంతర్జాతీయ లింకులు ఉన్నాయి. ఐబొమ్మ రాకెట్ ఛేదించేందుకు



జాతీయ సంస్థల సపోర్టు తీసుకుంటాం?. ఉదయం విడుదలైన సినిమా.. సాయంత్రానికి ఐబొమ్మ రవి వద్ద ఉండేది. ఐబొమ్మ రవిపై మూడు పైరసీ కేసులు ఉన్నాయి. రవి వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది. రవి ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ వల్ల అనేక మంది ఆత్మహత్య చేసుకున్నారు. చాలా మంది డిజిటల్ అరెస్ట్ అయ్యారు. ఐబొమ్మ రవి వెనుక డార్క్ వెబ్‌సైట్లు ఉన్నాయి. రవి స్వస్థలం విశాఖపట్నం. మహారాష్ట్రలో ప్రహ్లాద్ పేరుతో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడు. రవి.. పోలీసులకే సవాల్ విసిరాడు. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి దగ్గర ఉంది. ఈ డేటాను దుర్వినియోగం చేసే అవకాశం? ఉంది. అమెరికా, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. రవి హార్ట్ డిస్క్‌లో అన్ని సినిమాలు ఉన్నాయి. టెలిగ్రామ్ యాప్‌లో కూడా పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేశాడు. నిందితులు ఎక్కడ ఉన్నా పోలీసులు పట్టుకుంటారు. పైరసీలో సినిమాలు చూసే వాళ్లపై నిఘా పెట్టామన్నారు. రవి చేసిన బెట్టింగ్ యాప్ ప్రమోషన్లతో చాలా మంది నష్టపోయారు. రవిపై ఐదు కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు రవి రూ.20 కోట్లు సంపాదించాడు. రవి నుంచి రూ.3 ?స్వాధీనం చేసుకున్నారు. సినిమా పరిశ్రమకు పైరసీ వల్ల చాలా నష్టం జరిగింది. పైరసీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తోందన్నారు. 21వేల సినిమాలు హార్ట్ డిస్క్‌లో ఉన్నాయి. రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం జరిగింది. నిందితుడిపై ఐటీ సెక్షన్ల కింది కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశాం. 1970 మూవీస్ దగ్గర నుంచి ఇప్పటి వరకు వచ్చిన అన్ని సినిమాలు రవి వద్ద ఉన్నాయి. హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ ఇంకా చాలా సినిమాలు ఉన్నాయి. ఐబొమ్మ రవిని పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా కృషి చేశారు. ఐబొమ్మ వెనుక పెద్ద రాకెట్ ఉంది. రవి.. పలు పేర్లతో లైసెన్స్‌లు, పాన్ కార్డులు తీసుకున్నాడు. నిందితుడు డేటా ఎక్కడ నుంచి సేకరించారనే దానిపై విచారిస్తున్నాం' అని తెలిపారు.

## రాకపోకలకు అడ్డంకులు లేకుండా చర్యలు

### ది ట్రాఫిక్ ఎస్సై సురేందర్


**తెలుగు వెలుగు వనపర్తి ప్రతినిధి నవంబర్ 17 :**




వనపర్తి పట్టణంలో పార్కింగ్ నియమాలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా రవాణాకు అడ్డంకులు కలగకుండా ఎలా ఉండాలనే అంశాలపై వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ట్రాఫిక్ ఎస్సై సురేందర్ మాట్లాడుతూ.. షాపుల ముందు వాహనాలు నిలపడం వల్ల రోడ్లు బ్లాక్ అయి అత్యవసర సేవలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని తెలిపారు. అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గి, పట్టణం మరింత క్రమబద్ధంగా మారుతుందన్నారు. 'ముందుగా అవగాహన, తర్వాత అమలు' ఇది మా విధానం కానీ, తరచూ తప్పులు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు సంస్కృతి మారితేనే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, పోలీసులు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు, వ్యాపారి కూడా బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ అధికారులు వ్యాపారులకు పార్కింగ్ నియమాలను వివరించడంతో పాటు, రహదారులు ప్రజలకేనని, నియమాలను పాటించడం ప్రతి వ్యాపారుల సామాజిక బాధ్యతని అందుకు షాప్ యజమానులు కూడా స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హసీనాను మాకు అప్పగించండి.. భారత్ కు బంగ్లాదేశ్ విజ్ఞప్తి

గతేడాది బంగ్లాదేశ్ లో చోటు చేసుకున్న తిరుగుబాటు, నిరసనల్ని అణచివేసేందుకు అప్పటి ప్రధాని షేక్ హసీనా ఇచ్చిన ఆదేశాలు ఆమె మెడకు చుట్టుకున్నాయి. అప్పట్లో దేశం వదిలి పారిపోయి భారత్ వచ్చేసిన ఆమెపై నేరాల్ని విచారించిన అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ మరణశిక్ష విధిస్తూ ఇవాళ తీర్పునిచ్చింది. దీంతో ఆమెను తక్షణం తమకు అప్పగించాలని భారత్ ను బంగ్లాదేశ్ కోరింది. దీనికి విదేశాంగశాఖ స్పందించింది. భారత్ తమతో ఉన్న నేరస్తుల అప్పగింత ఒప్పందం ప్రకారం షేక్ హసీనాను వెంటనే అప్పగించాలని బంగ్లాదేశ్ ఇవాళ కోరింది. ఢాకాలోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ తీర్పు వెలువడగానే భారత్ తో సంప్రదింపులు ప్రారంభించిన బంగ్లాదేశ్ విదేశాంగశాఖ కీలక విజ్ఞప్తి చేసింది. ద్వైపాక్షిక అప్పగింత ఒప్పందం ప్రకారం భారత్ దీనికి బాధ్యత వహించాలని కోరింది. గతేడాది జూలై హత్యలతో ముడిపడి ఉన్న మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాలకు మాజీ ప్రధానిని దోషిగా తేల్చినట్లు బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ

శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఆమెకు ఆశ్రయం కల్పించే ఏ దేశమైనా న్యాయం పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లేనని బంగ్లాదేశ్ విదేశాంగశాఖ హెచ్చరించింది. కాబట్టి భారత ప్రభుత్వం వెంటనే హసీనాతో పాటు ఆమె కుమారుడిని బంగ్లాదేశ్ అధికారులకు అప్పగించాలని కోరింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఒప్పందం ప్రకారం ఈ అప్పగింతను "తప్పనిసరి విధి" అని పేర్కొంది. ఆరోపణల తీవ్రత, ట్రిబ్యునల్ తీర్పులను బట్టి, భారత్ తన చట్టపరమైన కట్టుబాట్లను గౌరవిస్తుందని బంగ్లాదేశ్ ఆశిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే భారత్ స్పందించింది. ఇవాళ షేక్ హసీనాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును గమనించినట్లు తెలిపింది. సమీప పొరుగు దేశంగా భారతదేశం శాంతి, ప్రజాస్వామ్యం, చేరిక , స్థిరత్వంతో సహా బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలకు కట్టుబడి ఉందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. బంగ్లాదేశ్‌లోని అందరు భాగస్వాములతో దీనిపై చర్చిస్తామని మాత్రమే తెలిపింది. అయితే ఈ ప్రకటనలో నేరస్థుల అప్పగింత డిమాండ్‌ను నేరుగా ప్రస్తావించలేదు.

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న అసిస్టెంట్ కమిషనర్ కె నాగరాజు దంపతులు




**మెంటాడ తెలుగు వెలుగు**

ఉత్తరాంధ్రలో ఉన్న పురాతన ఆలయాల్లో ఒకటైన శ్రీ శ్రీ భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయాన్ని బోండా కుటుంబ సభ్యులు విజయనగరం అసిస్టెంట్ కమిషనర్ కే నాగరాజు దంపతులు కార్తీక మాసంలో ఆఖరి సోమవారం భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వయంభుగా వెలసిన లింగ స్వరూపానికి భక్తిశ్రద్ధలతో పంచామృతాలతో పూజలు నిర్వహించి కైలాసనాదిని కరుణాకటాక్షాన్ని పొందారు. కార్తీక మాసంలో ప్రతి ఏటా కీర్తిశేషులు అయిన పెద్ద వెంకన్న సావిత్రి దంపతులు జ్ఞాపకార్థం పొంగలి పులిహోర, తదితర అన్న ప్రసాదాలు బోండా కుటుంబ సభ్యుల సహకారంతో వితరణ జరుగుతుందని అలాగే ఇప్పలవలస గ్రామంలో ఉన్న శిరిడి సాయి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని కుటుంబ సభ్యులైన బోండా రమేష్ అన్నారు. విజయనగరం అసిస్టెంట్ కమిషనర్ కే నాగరాజు దంపతులతో పాటు , హైమావతి, కాశీనాథ్, సాహితీ, అలేఖ్య, రామ్మోహన్ రావు, జ్యోతిశ్రీ ,శంకర్రావు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. బోండా కుటుంబ సభ్యులు యాట కార్తిక మాసంలో అన్న ప్రసాదాలు వస్త్ర దానం ఆలయ అభివృద్ధికి వారి సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉంటారని ఆలయ కమిటీ చైర్మన్ జోగినాయుడు అన్నారు.

## విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం లో నాణ్యత పాటించాలి




**దోమ ఎమ్మార్వో గోవిందమ్మ, ఎంఈఓ వెంకట్**

**తెలుగు వెలుగు దోమ:నవంబర్ 17**

దోమ మండలం బొంపల్లి ప్రాతమిక ఉన్నత పాఠశాలల, బాసుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం దోమ మండల తహసిల్దార్ గోవిందమ్మ, మండల విద్యాధికారి వెంకట్ సందర్శించడం జరిగింది. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మధ్యాహ్న భోజనం బియ్యం నాణ్యతను, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించడం జరిగింది.వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను ,మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు షఫీ, రాములు, సి ఆర్ పి వేంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కు ను అందచేసిన చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ గారు....



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 17**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్న గారి ఆదేశాల మేరకు చేగుంట మండల కేంద్రానికి చెందిన తిరుమలి కృష్ణ మూర్తి భార్యకు హాస్పిటల్ ఖర్చు నిమిత్తం 60,000/-,60,000/- వేల రూపాయల రెండు సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కును అందచేసిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ గారు లబ్ది దారులకు సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట సీనియర్ నాయకులు మంచికట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
మంగళవారం నవంబర్ 18 2025

# పేదల పొట్ట కొట్టే మోదీ ప్రభుత్వం

### గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు కేవైసీ పేరుతో 27 లక్షల మంది కూలీలను తొలగించినది పేదల పొట్ట కొట్టే ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్త పదుల గ్రామాలలో ఉద్యమానికి సిద్ధం కండి బి ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిలుపు

కేవైసీ డిజిటలైజేషన్ పేరుతో 27 లక్షల మంది కూలీలను తొలగించడం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవటమే వేయడమే , ఉపాధి చట్టాన్ని కాపాడుకోవడానికి గ్రామాలలో ఉద్యమాన్ని చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ పిలుపునిచ్చారు.

ఎల్కతుర్తి మండల కేంద్రంలో సంఘం ఆఫీసులో జిల్లా అధ్యక్షులు వాస్తవ రెడ్డి అధ్యక్షతన జరిగిన విస్తృత సమావేశాలు ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ మౌలిక చట్టానికి కొర్రీలు పెడుతూ కూలీలకు 100 పని పెట్టే బాధ్యతనుండి తప్పుకో చూస్తున్నదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నేషనల్ మొబైల్ మోనిటర్ రింగ్ సిస్టం తీసుకొచ్చి ఆధార్ కార్డు ఉపాధి జాబ్ కార్డు మండల కేంద్రంలో బ్యాంకు ఎకౌంటు లింకు పేరుతో పేర్లు సరిగా లేవని 7.8 లక్షల జాబు కార్డులను తొలగించింది. గ్రామీణ



ప్రాంతాలలో బ్యాంకు లను క్లబ్ పేరుతో మూసివేశారు . ఆధార్ కార్డులు కూడా చాలామందికి జనరేట్ కాలేదు . వచ్చిన కార్డులలో పేర్లు తప్పులు సరి చేసుకోవడానికి ఆధార్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వంటి వాటి గురించి ప్రభుత్వం మాట్లాడటం లేదు. పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు ఉదయం సాయంత్రం ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని నిబంధన తెచ్చింది కానీ ఆచరణలో అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు ఇంటర్నెట్ సౌకర్యమే లేదు. ఉపాధి సిబ్బందికి కంప్యూటర్ నెట్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవు. ఫలితంగా పనికి వచ్చినా కూలీలను ఆన్లైన్లో అప్లోడ్ చేయకపోవడం వలన కూలీలు పనికి రావడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. చేసిన పనికి వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని చట్టం చెప్తుంటే సంవత్సరాల తరబడి వేతనాలను కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టింది. వేతనాలు కూడా 30, 50 రూపాయల లోపు మాత్రమే పడుతున్నాయి ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలు పడవు రావు అనే ఒక భద్రత భావం ప్రజల్లో పెరిగింది. పనులను పరిశీలన చేయడానికి డ్రోన్ యంత్రాలను ప్రభుత్వం తీసుకొచ్చింది. డ్రోన్ సాయంతో ఫోటోలు తీస్తూనే మరొకవైపు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని చెప్పటం ఆందోళన కలిగించే అంశం. ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాకపోవడంతో వ్యవసాయ



పనులు లేని కాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పనిని ప్రభుత్వం కల్పించాలని నిబంధనను నేరుగార్చడం కోసమే దొడ్డిదారిన ప్రభుత్వం కొత్త నిబంధనలను ముందుకు తెస్తున్నది. పెద్ద ఎత్తున నేతలను కోత విధించింది గ్రామీణ పేదలు రైతందానికి ఉపయోగపడే పనులను ఎంపిక చేయకుండా ఎత్తివేసింది. వ్యవసాయ పొలాల అభివృద్ధి పనులను వ్యక్తిగత ఆస్తుల అభివృద్ధికి ఉపయోగపడే పనులను తీసివేసింది అభివృద్ధి పేరుతో అనేక గ్రామాలను పట్టణాలలో కలిపి పనిని తీసివేసింది. తక్షణమే ఈ ఆలోచన నుండి ప్రభుత్వం వెనక్కి రావాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో దేశవ్యాప్త ప్రతిఘటనను కేంద్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప జిల్లా నాయకురాలు లోకిని స్వరూప, వేలు రజిత, చిలక రాఘవులు తదితరులు పాల్గొన్నారు

# ఈపీఎస్ పెన్షనర్స్ కు కనీస పెన్షన్ చెల్లించాలి

### టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టా ప్ర రాష్ట శాఖ ఆదేశానుసారము పెన్షనర్స్ విద్రోహదినం సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని స్థానిక ఈపీఎఫ్ఓ కార్యాలయము ముందు ఈపీఎస్ పెన్షనర్స్ సమస్యల సాధన కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఈపీఎఫ్ఓ కార్యాలయము పిఆర్ఓ ఆడేపు శ్రీనివాస్ కు మెమోరాండము అందించారు. ఇట్టి ధర్నా కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కార్పొరేషన్లు ఇతర ప్రైవేట్ రంగాలలో సేవలందించి పదవీ విరమణ పొందిన 82 లక్షల




మంది ఉద్యోగ కార్మికుల లో దాదాపు 37 లక్షల మంది కనీసము వెయ్యి రూపాయల పెన్షన్ పొందకపోవడం ఈపీఎస్ పెన్షనర్ల దయనీయమైన స్థితికి నిదర్శనం అన్నారు. 2014 సంవత్సరంలో ఎన్డీఏ ప్రభుత్వము తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కనీస బేసిక్ పెన్షన్ 3000గా నిర్ణయించి దానికి డి ఎ కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు కూడా తమ హామీని నిలబెట్టుకోకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఒక వైపు ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈపీఎస్ పెన్షనర్స్ తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి కనీస పెన్షన్ 9000 రూపాయలు చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈపీఎస్ పెన్షనర్స్ కు పెన్షన్ పరిమితి లేకుండా పిఎఫ్ హయ్యర్ ఆప్షన్ ఆధారంగా గరిష్ట పెన్షన్ పొందే విధానాన్ని అమలు చేసి వారికి ఉచిత వైద్య రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టా ప్ర జిల్లా శాఖ కోశాధికారి ఇరుమళ్ళ తిరుమలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెల మల్లయ్య, సయ్యద్ మునీరుద్దీన్, ఎడవెల్లి మోహన్ రెడ్డి, కర్నే భూమయ్య, తుమ్మల మహేందర్ రెడ్డి ,కేతిరెడ్డి రామచంద్రారెడ్డి, యాల్ల దేవేందర్ రెడ్డి, పింగిలి రవీందర్ రెడ్డి,భాస్కరాచారి ,తమ్మలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఉరి వేస్తున్న మోడీ ప్రభుత్వం

### అదే బాటలో ప్రయాణం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

భువనగిరి:-కేవైసీ డిజిటలైజేషన్ పేరుతో 27 లక్షల మంది ఉపాధి హామీ కూలీలను తొలగించడం మంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవటమే కాకుండా ఉరియడమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో చట్టానికి తూట్లు పొడిచి దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరికి కూడా నూతన జాబు కాడు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ విధానాన్నే అమలు చేస్తుందని విమర్శించారు. సోమవారం రోజున భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని మోడీ ప్రభుత్వం ఉత్తివేయాలని కుట్రలో భాగంగా ఉపాధి హామీ మౌలిక చట్టానికే కొర్రీలు పెడుతూ,కూలీలకు 100 పని పెట్టే బాధ్యత నుండి తప్పుకోవాలని చూస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నేషనల్ మొబైల్ మోనిటర్ రింగ్ సిస్టం తీసుకొచ్చి ఆధార్ కార్డు,ఉపాధి జాబ్ కార్డు,మండల కేంద్రంలో బ్యాంకు ఎకౌంటు లింకు



పేరుతో పేర్లు సరిగా లేవని ఇప్పటికే లక్షల జాబు కార్డులను తొలగించిందని అన్నారు. ఒకపక్క గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులను క్లబ్ పేరుతో మూసివేశారని,మరోపక్క ఆధార్ కార్డులు కూడా చాలామందికి జనరేట్ కాలేదని,వచ్చిన కార్డులలో పేర్లు తప్పులు సరి చేసుకోవడానికి ఆధార్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వంటి వాటి గురించి ప్రభుత్వం మాట్లాడకుండ అనుసంధానం చేస్తే ఎట్లా అని ప్రశ్నించారు. పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు ఉదయం సాయంత్రం ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని నిబంధన తెచ్చింది. కానీ ఆచరణలో అటవీ ప్రాంతాలు,మారుమూల గ్రామాలు ఇంటర్నెట్ సౌకర్యమే లేదని,ఉపాధి సిబ్బందికి కంప్యూటర్ నెట్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ఫలితంగా పనికి వచ్చినా కూలీలను ఆన్లైన్లో అప్లోడ్ చేయకపోవడం వలన కూలీలు పనికి రావడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. చేసిన పనికి వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని చట్టం చెప్తుంటే సంవత్సరాల తరబడి వేతనాలను కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని అన్నారు. ఉపాధి హామీ పనికి పోతే కూలీ సరిగా పడదని,వారం వారం డబ్బులు రావు అనే ఒక అభద్రత భావం ప్రజల్లో పెరిగిందని చెప్పారు. ఇలాంటి విధానాలతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారికి,ఒకే కుటుంబంలో ఉమ్మడి జాబ్ కార్డులు ఉన్నవారు వేరువేరుగా మార్చాలని దరఖాస్తు పెట్టుకుంటే వాటిని అధికారులు తీసుకోకుండా,రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఆత్మీయ పరోస తీసుకొచ్చింది. కాబట్టి నూతన జాబు కార్డులను ఇవ్వమని గ్రామాలలో చెబుతున్నారని ఒక అనాజిపురం గ్రామంలోనే రెండు వందల మందికి పైగా వ్యవసాయ కూలీలు నూతన జాబు కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని,వారందరికీ తక్షణమే జాబ్ కార్డులు ఇవ్వాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్,సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు అబ్బుల్లాపురం వెంకటేష్,శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,నాయకులు బొల్లెపల్లి స్వామి,పిట్టల వెంకటేష్,గంగాదరి బాన్ ప్రకాష్,యండి. రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ఎమ్మార్పీఎస్ నిరసన






సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్లో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి రుద్రంగి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండి పలువురు నాయకులతో కలిసి తరలి వెళ్లడం జరిగింది

## శ్రీ పశుపతినాథ్ దేవస్థానం లొ కార్తీక సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమం

### సామూహిక పంచామృత సహిత మహా రుద్రాభిషేకం సాయంకాలం ఆకాశ దీపర్చన ఆకాశదీప పూజలు ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో

ఎల్కతుర్తి మండలం లోని వల్భాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాలయం) లో కార్తీక చివరి సోమవారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో పంచామృత సహిత సామూహిక మహా రుద్రాభిషేకం, సహస్ర పుష్పార్చన దూప దీపార్చనా కార్యక్రమం సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది.



ఉదయం బ్రహ్మముహూర్తం నుంచే వేదపండితులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి బిల్వదళాలతో ప్రత్యేక అర్చన జరగగా, ఆలయ పరిసరాలు "ఓం నమః శివాయ" ఓం శ్రీ పశు పతినాథయ నమః నినాదాలతో మార్మోగాయి. మహిళా భక్తులు దీపాలు వెలిగించి స్వామిదర్శనం కోసం తరలి వచ్చారు. సాయంత్రం 6 గంటలకు ఆకాశదీప ప్రజ్వలన తోపాటు ఈశ్వరలింగ దీపార్చన అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించి స్వామివారి ఆశీస్సులు పొందగా, అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, కార్తీకమాసం చివరి సోమవారం రోజున శ్రీ గౌరీ సమేత పశుపతినాథ్ స్వామికి పంచామృత సహిత సామూహిక రుద్రాభిషేకం, సహస్ర పుష్పార్చన చేయడం మహాపుణ్యప్రదమని, దీపదానం ఆత్మశాంతి కుటుంబ సౌభాగ్యాన్ని ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది అని ఆ పరమేశ్వరుని అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, కమిటీ సభ్యులు,యువకులు, మహిళా భక్తులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్







ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన విప్ వేములవాడ పట్టణానికి చెందిన రామతీర్ధపు పద్మ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నేడు స్వంత ఇంటి కల సాకారం అయ్యిందని తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సూక్మా జిల్లాలో తుపాకుల మోత

మావోస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలింది చత్తీస్గడ్ అడవుల్లో మరోసారి తుపాకుల మోత మోగింది తాజాగా సూక్మా జిల్లాల్లో మావోయిస్టులు పోలీసులకు మధ్య భారీ ఎన్కౌంటర్ చోటు చేసుకుంది ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం తెలిసిన వివరాల ప్రకారం చింత గుఫా పోలీస్ స్టేషన్



పరిధిలో ఉన్న కరి గుండం అటవీ ప్రాంతంలో ఉదయం పోలీసులకు మావోయిస్టులకు మధ్య భారీ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి ఈ ఎన్కౌంటర్లో ఇప్పటికే ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు మరోవైపు సంఘటన స్థలం నుంచి ఆయుధాలు పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

తెలుగు-వెలుగు

మంగళవారం నవంబర్ 18 2025

# మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

**ఎల్కతుర్తి లో ఉచిత మెగా వైద్య శిబిరం**
**ఆరోగ్య అవగాహన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు**
**వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**కేఎంసి,ఎంజీఎం ఆసుపత్రి నుండి 38 మంది స్పెషలిస్ట్ వైద్యులు**
**60 మంది పీజీ విద్యార్థులు,ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మసిస్టులు, పారామెడికల్ సిబ్బంది**
**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున 35 మంది ఆరోగ్య సిబ్బంది**
**ప్రతి ఒక్కరికీ బీపీ, అవసరమైన వారికి షుగర్, హిమోగ్లోబిన్ టెస్టులు**
**ఇతర నమూనాలను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు పంపిణీ**
**సుమారు 1.67 లక్షల రూపాయల విలువైన ల్యాబ్ పరీక్షలు**
**16 వేల రూపాయల రాండమ్ బ్లడ్ షుగర్ టెస్టులు**
**2 లక్షల రూపాయల మందుల పంపిణీ**
**వరంగల్ కెమిస్ట్ & డ్రగ్గిస్ట్**



**అసోసియేషన్ 15 వేల విలువైన మందులు**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు.
వరంగల్ కాకతీయ వైద్య కళాశాల, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ, మహిళా సమాఖ్య కార్యాలయాల ప్రాంగణంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు.మెగా వైద్య శిబిరంలో ఓపి నమోదు, హెల్ప్ డెస్క్, ల్యాబ్, ప్రాథమిక పరీక్షల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ ఫిజీషియన్ విభాగాలతోపాటు ఎముకలు, శస్త్ర చికిత్స, పిల్లలు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధి, ఛాతీ, కంటి, స్త్రీ వైద్య నిపుణులు వైద్య సేవలను అందిస్తుండగా కలెక్టర్ సందర్శించి ఆయా విభాగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. కాకతీయ వైద్య కళాశాలకు చెందిన పది విభాగాలు, ఎంజీఎం ఆసుపత్రి నుండి స్పెషలిస్ట్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఎల్కతుర్తి, గోపాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశా లు , మహిళా సమాఖ్య సభ్యులు , గ్రామ కార్యదర్శులు సంబంధిత గ్రామ ప్రజలను గుర్తించి శిబిరానికి పంపించగా వివిధ విభాగాల వైద్యులు పరీక్షించారు. ఈ శిబిరంలో కాకతీయ వైద్య కళాశాల ,ఎంజీఎం ఆసుపత్రి నుండి 38 మంది స్పెషలిస్ట్ వైద్యులు, 60 మంది పీజీ విద్యార్థులు , ల్యాబ్ టెక్నీషియన్లు,ఫార్మసిస్టులు,పారామెడికల్ సిబ్బంది పాల్గొనగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున 35 మంది డాక్టర్లు ,సూపర్వైజర్లు , ల్యాబ్ టెక్నీషియన్లు , ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తల బృందం పాల్గొన్నారు. అలాగే ప్రజలకు వివిధ ఆరోగ్య అంశాల పట్ల, ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికి బీపీ తో పాటు అవసరమైన వారికి షుగర్ , హిమోగ్లోబిన్ పరీక్షలను అక్కడే నిర్వహించగా ఇతర ల్యాబ్ పరీక్షలకు నమూనాలు సేకరించి తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ లో పరీక్షల నిమిత్తం పంపించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని , స్థానికంగా అందుతున్న వైద్యంతో పాటు, స్పెషలిస్ట్ వైద్య సేవలు అవసరం ఉండి పనుల ఒత్తిడి వల్ల అలాగే వైద్య పరీక్షలకుటెస్టులకు అదనంగా డబ్బులు వెచ్చించలేక పట్టణాలకు వెళ్లలేక పోతున్న వారి కోసం మండల కేంద్రంలో వారికి అందుబాటులో వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 93 మందికి ఒక్కరికి దాదాపుగా 1800 రూపాయల చొప్పున 1,67,000 వేల విలువైన ల్యాబ్ పరీక్షలు,122 మందికి 16000 విలువైన రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్షలు, 2 లక్షల పైగా విలువచేసే మందులను పంపిణీ చేయడం జరిగింది. డి ఎం హెచ్ ఓ విజ్ఞప్తి మేరకు వరంగల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అసోసియేషన్ దాదాపుగా 15 వేల రూపాయల విలువైన మందులు అందించడం జరిగింది.మొత్తం వైద్య శిబిరంలో ( 762)వైద్య సేవలు అందుకోగా అందులో జనరల్ మెడిసిన్ (292) ఎముకలవైద్యానికి సంబంధించి ( 127)శ్వాస సమస్యలు (26)పిల్లలకు సంబంధించిన సమస్యలు ( 20)చర్మవ్యాధి సమస్యలు ( 30)చెవి ముక్కు గొంతు సంబంధిత సమస్యలు ( 45)జనరల్ సర్జరీ ( 25)స్త్రీలకు సంబంధించిన సమస్యలు(27) కంటి సమస్యలకు (170)చికిత్స అందించడం జరిగింది. అలాగే మరింత మెరుగైన పరీక్షలు చికిత్స నిమిత్తం (115 ) మందిని ఎంజీఎం ఆసుపత్రి, జిఎంహెచ్ లకు రిఫర్ చేశారు.
ఈ కార్యక్రమంలో కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఏఎంసి ఛైర్మన్ సంతాజీ, సీఐ రమేష్, ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ భీష్ముడు - కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు అర్జున్



హుజురాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రస్థానానికి కొత్త దిశను చూపించిన నిబద్ధత కలిగిన నాయకుడు, ప్రజాసేవలో నిస్వార్థంగా పనిచేసే మాజీ మంత్రి, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు రాజకీయ భీష్ముడు లాంటివారని, ఆయనకు నేడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం గర్వంగా ఉందనీ హుజురాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ పేర్కొన్నారు. దేశ సేవలో ఇండియన్ ఆర్మీలో కీలక బాధ్యతలు నిర్వహించి, తరువాత రాజకీయ రంగంలోనూ అదే క్రమశిక్షణ, ధైర్యం, దూరదృష్టితో ముందుకు సాగిన నాయకుడు కెప్టెన్ అని అన్నారు.
ఆయన తెలంగాణ ఉద్యమ ప్రారంభ దశలనుంచి కీలక పాత్ర పోషించి, టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ బలోపేతానికి తన సేవల్ని అంకితం చేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలను ధైర్యంగా మాట్లాడి, రాష్ట్రాభివృద్ధి పట్ల కట్టుబాటు చూపుతూ ఎన్నో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారనీ అర్జున్ గుర్తు చేశారు. విద్యా అభివృద్ధి, సామాజిక సేవ, యువతను ప్రోత్సహించడం, ప్రతి రంగంలో ఆయన చూపిన దిశా నిర్దేశం ఆదర్శప్రాయమైనదన్నారు. అందుకే ఆయన్ని ప్రజలు ప్రేమతో "రాజకీయ బేష్మడు" అని పిలుస్తున్నారనీ ఈ సందర్భంగా, తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ వీ అర్జున్ పేర్కొన్నారు. కెప్టెన్ వి లక్ష్మీకాంతరావును కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కెప్టెన్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, మరెన్నో రాజకీయ విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

## యాదాద్రి జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారి



భువనగిరి:-ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి 41 అర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 29,ఎస్సీ వెల్ఫేర్ 4,జిల్లా పంచాయతీ 2,ఎంప్లాయిమెంట్ టీమ్,మత్స్య శాఖ,మార్కెటింగ్,ఆర్.టి.సి, చీఫ్ ప్లానింగ్,పోలీస్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ,జెడ్పీ సీఈవో శోభారాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 20వ మండల కాల మహోత్సవం రెండవ రోజు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రత్యేక

20వ మండల కాల మహోత్సవం రెండవ రోజు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయము, శబరి నగర్ బోనగిరి ఈరోజు ఉదయము 5 గంటల 30 నిమిషాలకు మహాగణపతి హోమము ఏడు గంటల 30 నిమిషాలకు మహా ద్వజారోహణము కోడి ఎట్టం ఉదయాస్తమాన పూజలు మరియు 10 గంటలకు సహస్ర లింగార్చన 10:30 కు అయ్యప్ప స్వామి పడిపూజ ఈరోజు పడిపూజ చేయించిన దాత శ్రీ చింతపంటి నరేంద్ర ప్రసాద్ శ్రీదేవి భువనగిరి వారి కుమారుడు కోడలు శ్రీ హరీష్ రాజ్ రమ్య జన్మదిన సందర్భంగా పడిపూజ చేయించుకున్నారు వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కృపా



కటాక్షములు కలగాలని కోరనైనది ఇట్టి కార్యక్రమంలో భువనగిరి బార్ కౌన్సిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు తదనంతరము 200 మంది అయ్యప్ప స్వాములు 100 మంది సివిల్ స్వాములు



అయ్యప్ప భిక్షను స్వీకరించినారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ మాజీ చైర్మన్లు వెంకటేష్ మంచాల ప్రభాకర్ కార్యదర్శి దిండి సత్యం ట్రెజరర్ శ్యాంఘటాని ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ చింత రవీంద్ర రావుల శ్రీధర్ మంచుకొండ వినోద్ పోకల సోమన్న సుగ్గుల చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# (1)అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలేవి,(2) నిద్రపోతున్న మంచిర్యాల జిల్లా మైనింగ్ శాఖ అధికారులు,,

ప్రభుత్వ వ్యవస్థలు ,అవినీతి ని అరికట్టాల్సింది పోయి అవినీతికి వత్తాసు పలకడంతో అక్రమార్కులు ఇష్ట రాజ్యాంగ అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 52 మండలాలతో ఆదిలాబాద్ నుండి-వేమన పెల్లి వరకు ఉన్నప్పుడు అధికారులు ఏదైనా సంఘటన జరిగితే అదిలాబాద్ నుండి సంఘటన స్థలానికి చేరుకుని దానిపై చర్యలు తీసుకునేవారు, 2016 సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలను విభజించి ప్రజలకు పాలనను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో నూతన జిల్లాలను ఏర్పాటు చేయడంతో, మంచిర్యాల 18 మండలాలతో జిల్లా ఏర్పాటు అయింది, కానీ అధికారుల పని




తీరు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విధంగా తయారు అయింది, పత్రికలలో వస్తున్న అవినీతి కార్యకలాపాలపై ఎటువంటి చర్యలు తీసుకుపోవడంపై ప్రజలు పెదవిరిస్తున్నారు, భీమారంలో పట్టా భూముల లో మట్టి తవ్వకాల పేరిట అనుమతులు తీసుకుని లావాని పట్టా భూములలో మట్టి తవ్వుతున్నారని కొందరు వ్యక్తులు అధికారులకు ఫిర్యాదు చేసిన, భీమారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనుమతుల పేరిట జరుగుతున్న మట్టి తవ్వకాలలో అక్రమాలు జరుగుతున్నది వాస్తవమే అని ద్రువీకరించిన మైనింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

# జిల్లా కేంద్ర గ్రంథాలయ

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు 4వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వక్తృత్వ మరియు పాటల పోటీలు కార్యక్రమము నిర్వహించనైనది.
ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి అలంకరణ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది.
ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షత వహించినారు. అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి, కే. సత్యనారాయణ గారు, జిల్లా ఆడిట్ అధికారి ఎస్ వెంకట ఆదిత్య , సిపిఎం నాయకులు మాయ కృష్ణ వల్లెపు అంజయ్య వనం రాజు , రాష్ట పీసీసీ కార్యవర్గ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, కే శ్రీధర్ , కూర శివకుమార్ అక్కినపల్లి నరసింహారావు




ఈ కార్యక్రమంలో అతిధులందరూ ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉపన్యాసం మరియు పాటల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి ఉపాధ్యాయులు భగయత్ స్కూలు ఉపాధ్యాయులు. ఎం పురుషోత్తం , బీసీ గురుకుల నుండి నరసింహ శ్రీనివాస , మైనార్టీ గురుకుల నుండి బిక్షపతి హ్యాపీ మెడోస్ స్కూల్ నుండి కే కీర్తన , ప్రెసిడెన్సీ స్కూల్ నుండి ఎం స్వర్ణలత పాల్గొనడం జరిగింది ఇంకా ఈ సమావేశంలో పట్టణ పుర ప్రముఖులు గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం నవంబర్ 18 2025

# కేంద్రం అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ఎం ఎస్ పి సి టు ప్లస్ ప్రకారం చెల్లించాలి

### ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు




జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లాకార్యవర్గం ఆధ్వర్యంలో రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల మేరకు కనీసం మద్దతు ఎం ఎస్ పి సి 2 ప్లస్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం ధరలను ప్రకటించాలని ధర్నాను నిర్వహించారు అనంతరం జిల్లాకలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు

ఈ ధర్నాకు ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండారి ఐలయ్య అధ్యక్షత వహించగా ఈ ధర్నాలోముఖ్యఅతిథిగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్లు మాట్లాడుతూ

రైతాంగం ఆరుగాలం కష్టపడి ఎంతో పెట్టుబడి పెట్టి పంటను పండించడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఉంటే రైతులకు తగిన సమయంలో తగినన్ని ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అయినప్పటికీ రైతాంగం మనోధైర్యంతో కష్టాలు వెలదీస్తూ పంటలు పండించుటకు కృషి చేస్తున్నసమయంలో మెంతా తుఫాను వలన మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలలో పంటలు నీట మునిగి రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయారని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నీట మునిగిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే అందజేయాలని మొక్కజొన్న పత్తి వరి పంటలు మార్కెట్లోకి వస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మూడు వారాలకు పైగా లేటుగా ప్రారంభించారని దీనివలన రైతులు గత్యంతరం లేక దళారి వ్యాపారుల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన చెందారు

కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఒక కేంద్రం చొప్పున మార్క్ పేడ్ కేంద్రాలు ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్కెట్ ల వద్ద మౌలిక సౌకర్యాలు ఏర్పరచాలని తేమ పేరుతో రంగు మారిందని పేరుతో తూకాలలో తరుగు తీయడాన్ని మానుకోవాలని మార్కెట్లలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని పత్తి పంటకు కపాస్ కిసాన్ యాప్ లో పేరు నమోదు చేసుకునే విధానాన్ని రద్దు చేయాలని ఎకరాకు ఏడు క్వింటాలు మాత్రమే కొంటామని సీసీఐ పెట్టిన నిబంధనలను రద్దు చేయాలని రైతాంగం పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వాలే కొనుగోలు చేయాలని రైతుల అమ్మిన సరుకులకు మూడు రోజుల వ్యవధిలోనే డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలని

యాసంగి వరికి ఇవ్వవలసిన 500 బోనసును వెంటనే చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంపు భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి చేసే కుట్రలకు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మోకరిల్లుతో విదేశీపత్తిని భారతదేశంలో దిగుమతి చేసుకోవడం అంటేనే భారత పత్తి రైతులను నట్టేట ముంచడమేనని ఇలాంటి విధానాలు మోడీ ప్రభుత్వం మానుకోవాలని విదేశీపత్తిపై 30% సుంకాలు విధించాలని భారత దేశ పత్తి రైతులను కాపాడుకోవాలని ఇప్పటికైనా మోడీ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బుర్కా వెంకటన్న జీ సక్రు ఊడుగుల లింగన్న మై ల యాకన్న బానోతు నరసింహ చింతా వెంకన్న దేవపంగు బిక్షం రామచంద్రుని మురళి వర్రె వెంకన్న హలవత్ లింగన్న సామా పాపయ్య తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు అందించాలి : కామ్రేడ్ అన్నవరం కనకయ్య.

### పేద ప్రజల పోరాటాలకు ఎప్పుడు ఎర్రజెండా అండగా ఉంటుంది.

### పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు దాడులు ఆపాలి.



ప్రజా పోరాటాలకు సిపిఎం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని , పేద ప్రజలకు ఎప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అన్నవరం కనకయ్య అన్నారు. సోమవారం పినపాక మండలం చింతలపాడు గ్రామంలో సిపిఎం శాఖ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గ్రామ స్థాయి సమస్యల నుండి జిల్లా స్థాయి ప్రజా సమస్యల వరకు విస్తృతంగా చర్చించి, ప్రజల అభ్యున్నతికి పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పలు సమస్యలపై మాట్లాడారు. ఇసుక సొసైటీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బోనస్‌లు ఇంకా పెండింగ్‌లోనే ఉండటం తీవ్రంగా ఖండించారు. ఇసుక తవ్వకాలలో శ్రమించిన కార్మికులకు సరైన పారితోషికం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని, వెంటనే పెండింగ్ బోనస్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదలను కాపాడే ప్రభుత్వమైతే, వారి హక్కులను కాపాడాలి గానీ ఇలా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అర్హత ఉన్న పేద కుటుంబాలకు ఇళ్లు కట్టివ్వకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఇప్పటికీ గుడిసెల్లోనే జీవనాన్ని కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకానికి యువకులు దరఖాస్తులు చేసుకున్న వారికి ఇవ్వకపోవడం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని మండిపడ్డారు. పథకంపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. అటవీశాఖ అధికారులు పోడు సాగుదారులపై కొనసాగిస్తున్న దాడులను వెంటనే ఆపాలని, పోడు సాగుపై ప్రభుత్వపు తుది నిర్ణయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు సాగుదారుల జీవనోపాధి రక్షించడంలో పార్టీ తమతో ఉందని భరోసా కలిపించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మడివి రమేష్ , దడిగల వెంకన్న, శాఖ కార్యదర్శులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ కి న్యాయ సేవా సంస్థ అండగ ఉంటుంది



మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు "ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం" మహబూబాబాద్ లోని సాయిబాబా మందిరంలో జిల్లా వయోవృద్ధుల సంఘం సహకారంతో నిర్వహించబడింది.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంస్థ జిల్లా గౌరవ అధ్యక్షులు రవీంద్ర గుప్తా మాట్లాడుతూ పండుటాకులైన వయోవృద్ధులు రకాలైనటువంటి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వారి సమస్యను తీర్చడానికి న్యాయవ్యవస్థ, సమాజము, అధికారులు ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో సహకరించాలని వారికి రావలసినటువంటి అన్ని రకాల సహాయ సహకారాలను సకాలంలో అందిస్తే మలి వయస్సులో కోర్టుల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరిగే భారము తగ్గుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా కోర్టులో మీడియేటర్ గా పనిచేస్తున్న సీనియర్ న్యాయవాది మరియు సీనియర్ సిటిజైన్ యాసాడి చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుల తరఫున ఎన్ని ఉత్తర్వులు ఉన్నప్పటికీ అవి అమలుపరిచే దగ్గరకు వచ్చేటప్పటికి సాధ్యపడట్లేదని, చట్టం సహకారంతో అవి అమలుపరిచేందుకు ప్రయత్నం చేస్తామని, చెప్పారు అందుకు న్యాయ సేవాధికార సంస్థ అండగా నిలిచినందుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు రుద్రారపు ముత్యయ్య, రామిరెడ్డి, దుగ్గిగోపాల్ మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగానే మహబూబాబాద్ మండలం సికింద్రాబాద్ తండాలో గల దైవకృప వయోవృద్ధుల సంస్థ ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ పాల్గొని వయోవృద్ధుల గురించి వారికున్న చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఫౌండర్ లోకేష్ పాల్గొన్నారు.

### ఎక్సలెంట్ భాష హై స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ బాషా హైస్కూల్ నందు నవంబర్ -14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన క్రీడా పోటీలు ఆదివారం ముగియగా సోమవారం నాడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎక్సలెంట్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్, ఎంఈఓ నాగయ్య, కరకగూడెం ఎస్సై ఐ పి వి ఎన్ రావు అతిథులుగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వలన శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని క్రీడా స్ఫూర్తిని ,పోటీతత్వాన్ని, ఐకమత్యాన్ని పెంపొందించడం ఈ క్రీడల యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడటం తగ్గించి చదువు పై దృష్టి పెట్టాలని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని చదివి జీవితంలో బావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆరు రోజుల పాటు సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో జరిగిన కబడ్డీ,డ్రాయింగ్,లెమన్ %c% స్పూన్ , పరుగు పందెం మొదలైన క్రీడలలో విజయం సాధించిన విద్యార్థిని-విద్యార్థులకు అతిథులచే బహుమతులను అందించారు. పాఠశాలలోని ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి శాలువాలతో సత్కరించి బహుమతులను అందించారు. ఈ వేడుకలలో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఖాదర్ షరీఫ్ , యూసఫ్ షరీఫ్, యాకుబ్ షరీఫ్ , ఎం . వి నర్సా రెడ్డి, నరేంద్ర , సురేష్, ఇంచార్జ్ లు మరియు ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి.

### పాలెంలోని టీఎస్ఎం హైస్కూల్లో విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలిస్తున్న ఎంఈవో రఘునందన్ శర్మ



బిజినేపల్లి : పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో రఘునందన్ శర్మ అన్నారు. మండలంలోని తోటపల్లి సుబ్రమణ్యం మెమోరియల్ హైస్కూల్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, ఉపాధ్యాయుల హాజరు, వ విద్యార్థుల భోజనం, విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు విధిగా ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచించారు. పాఠశాలకు క్రమం తప్పకుండా రావడం ద్వారా ప్రతి పాఠ్యాంశం చక్కగా బోధపడుతుందన్నారు. తరగతి గదిలోని విద్యార్థులంతా గ్రూప్స్ ఏర్పడి ప్రతి అంశం చర్చించడం ద్వారా నేర్చుకున్న అంశాలు ఎక్కువ కాలం గ ర్తుంటాయని సూచించారు. ప్రభుత్వం చూపిన మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రతి అంశాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు.

## రాయపట్నం ఏటి బ్రిడ్జి కి అత్యంత సమీపంలో ఇసుక తవ్వకాలు.. భవిష్యత్ లో బ్రిడ్జ్ మునుగడకే ప్రమాదం..

### ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ



ట్రాక్టర్ ఓనర్లు తప్ప ఎక్కడా కాన రాని ఇండ్ల లబ్దిదారులుఇసుక కూపన్లకు డీ. డీ లు తీసే దగ్గర నుండి, అధికారులతో కూపన్ల ప్రాయించి ఇసుక తరలింపు వరకు ఇసుక మాఫియా కనుసన్నలలోనేమండలం మొత్తానికీ రాయపట్నం రేవు నుండే ఇసుక ప్రభుత్వానికి రావలసిన లక్షల రూపాయల ఆదాయం అక్రమార్కులకు, రాయపట్నం గ్రామ పంచాయతీకి కూడా రావలసిన ఆదాయం మాఫీయాకే..కూపను లేకుండానే రేవులోకి ట్రాక్టర్లు, అధికారులు వస్తేనో లేదా పాత్రికేయులు అడిగితేనో అక్కడ ఉన్న సిబ్బంది కూపన్లు అడుగుతున్నారు. మా ఓనర్ దగ్గర ఉన్నాయి కూపన్లు, వస్తున్నాడు, అంటూ దాట వేత సమాధానాలు చెబుతున్న డ్రైవర్లు. రేవులోకి అనుమతి ఇస్తున్న పంచాయతీ సిబ్బంది...గ్రామానికి రావలసిన ఆదాయం, సహజ వనరులు దోచుకు పోతున్నా అక్రమార్కులకు అండగా రాయ పట్నం నాయకులు, ప్రజలు..

## కాల్వల నిర్మాణ పనులకు ప్రతి ఒక్క రైతులు అందరూ సహకరించాలి

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్



భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలోని సాగు నీరు అందించే భునాది గాని,పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి పల్లి కాల్వలకు 485 కోట్లు రూపాయిలు మంజూరు చేయించామని,కాల్వల పనుల నేపధ్యంలో క్రాఫ్ హాలిడే లేకుండా కాల్వల నిర్మాణం పనులు చేయాలని నిర్ణయించామన్నారు.వచ్చే ఏప్రిల్ నుంచి జూన్ మాసంలో మూసి నీళ్లు కిందికి రాకుండా మూసి పై భాగంలో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు.ఇప్పుడు కింద భాగంలో కాల్వల నిర్మాణం పనులు చేయిస్తామని,కాల్వల నిర్మాణముకు అవసరమైన భూ సేకరణ డబ్బులను రైతుల అకౌంట్లు త్వరగా జమ చేస్తామని అన్నారు.కాల్వల నిర్మాణ పనులకు ప్రతి ఒక్క రైతులు అందరూ సహకరించాలని కోరారు.ఎంతోమంది మూసి ప్రక్షాళన కోసం పాదయాత్రలు చేశారని,స్వయాన సీఎం బ్రిడ్జి నిర్మాణ పనులకు 47 కోట్లు సాంక్షన్ చేశారన్నారు.టెండర్లు పూర్తయ్యాయి పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డిని కూడా మన నియోజకవర్గంలో 11 వందల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి శంకుస్థాపన పనులకు రావాలని కోరానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి మార్కెట్ కమిటీ సమస్యలు

### సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపిన ఏఎంసీ చైర్మన్



మంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్ లు తెలంగాణ మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోరం సంఘం సభ్యులు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారిని సోమవారం రోజున హైదరాబాద్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి సహకారంతో కలిసి తమ సమస్యలను మంత్రి గారికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తమ సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి సానుకూలంగా స్పందించిన మంత్రి నాగేశ్వరావు గారికి తెలంగాణ మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం సలహాదారు చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్, బొమ్మరవేణి తిరుమల తిరుపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.